ప్రజాశక్తి

ఆదివారం 14 జనవరి 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

రబీ సాగు అరకొర

- గణనీయంగా తగ్గిన అపరాలు, జొన్న,మొక్కజొన్న
- అతివృష్టి, అనావృష్టితో విముఖత చూపిన రైతులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాలో రబీ సాగులో తీవ్ర సంక్షోభం నెలకొంది. అతివృష్టి అనావృష్టి సమస్యలతో సతమతమవుతున్న రైతులు ఈ ఏడాది రెండో పంటగా సాగు చేయాల్సిన మినుము,పెసర,జొన్న,మొక్కజొన్నకు కూడా విముఖత చూపారు. రబీలో గుంటూరు జిల్లాలో 1.80 లక్షల ఎకరాల్లో పంటలనుసాగు చేయాల్సి ఉండగా కేవలం 42 వేల ఎకరాల్లోనే పంటలు వేశారు. పల్నాడు జిల్లాలో 1.42 లక్షల ఎకరాల్లో సాగు.జరగాల్సి ఉండగా ఇప్పటివరకు 70 వేల ఎకరాల్లోనే సాగు జరిగింది.

మొక్కజొన్న

ఖరీఫ్‌లో సాగు చేసిన వరి కోతల అనంతరం ప్రతి ఏటా రబీలో ఈ పంటలను సాగు చేస్తారు. ఈఏడాది ఖరీఫ్ సీజన్ ముగిసే సమయంలో తీవ్ర వర్షాభావం ఏర్పడటం, అక్టోబరు నెల మొత్తం వర్షాలు లేకపోవడం, 21 రోజుల పాటు వేడిగాలలు వీయడం, నాగార్జునసాగర్, పులిచింతల జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గిపోవడం తదితర కారణాల దృష్ట్యా నీటిని ఎక్కువగా వినియోగించే జొన్న, మొక్కజొన్న సాగు చేయవద్దని వ్యవసాయ శాఖ అదికారులు సూచించారు. అయితే అన్యూహంగా మిచౌంగ్ తుపాను వచ్చి ఖరీఫ్ పంటలను నష్టం చేకూర్చినా అధిక వర్షాల వల్ల రెండో పంటగా జొన్న, మొక్కజొన్న సాగుకు

మినుము

నీటి కొరత కొంత వరకు తీరింది. గుంటూరు,పల్నాడు జిల్లాల్లో అధిక వర్షాల వల్ల దాదాపు వారం పాటు పొలాల్లో నీరు నిలిచిపోవడం, ఖరీఫ్ పంటలు దెబ్బతినడం, వాటిని తొలగించిన తరువాత భూమిలో తేమ ఉండటం వల్ల జొన్న, మొక్కజొన్న సాగు చేసేందుకు కొంత మంది రైతులు ముందుకు వచ్చినా ఎక్కువ మంది ఆసక్తి చూపలేదు. ప్రధానంగా గుంటూరు జిల్లాలో వరి సాగు చేసిన 1.50 లక్షల ఎకరాలు, పల్నాడు జిల్లాలో వరి సాగు చేసిన మరో 40 వేల ఎకరాల్లో రెండో పంటగా ఈ పంటలను సాగు చేస్తారని అధికారులు అంచనా వేశారు. గుంటూరు జిల్లాలో 51 వేల ఎకరాలు జొన్న సాగు చేస్తారని అంచనా కాగా గతనెలాఖరు వరకు 3500 ఎకరాల్లోనే సాగు చేశారు. అలాగే మొక్కజొన్న సాగు కూడా 50 వేల ఎకరాల్లో సాగు చేస్తారని అంచనా కాగా ఇప్పటి వరకు కేవలం ఐదు వేల ఎకరాల్లోనే వేశారు. 22 వేల ఎకరాల్లో శనగ సాగు చేస్తారని అంచనా ఉండగా తుపాను రావడానికి ముందు వరకు 24 వేల ఎకరాల్లో శనగ వేశారు. అయితే దాదాపు 10 వేల ఎకరాల్లో శనగ పైరు తుపానుకు నీట మునిగి దెబ్బతింది. 15 వేల ఎకరాల్లో మినుము సాగు అవుతుందని అంచనా వేయగా కేవలం 5500 ఎకరాల్లో సాగు అయింది. పల్నాడు జిల్లాలో 20 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేయాల్సి ఉండగా 7 వేల ఎకరాలలో సాగు చేశారు. 25 వేల ఎకరాల్లో శనగ సాగుచేస్తారని అంచనా కాగా 40 వేల ఎకరాల్లో సాగు చేశారు. 5 వేల ఎకరాల్లో మినుము సాగు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 3 వేల ఎకరాల్లోనే సాగు చేశారు. రబీలో అక్టోబరు, నవంబరులోనే సాగు చేసినమినుము, శనగ, మొక్కజొన్న పంటలు దాదాపు 30 శాతం వరకు డిసెంబరులో వచ్చిన మిచౌంగ్ తుపానుకు దెబ్బతిన్నాయి. ఆలస్యంగా వేసిన రబీ పంటలు నిల దొక్కుకున్నా చాలా మంది రైతులు నిరాశతో రబీ సాగుకు మొక్కుచూపలేదు.

నేడు, రేపు ఎన్‌టిఆర్ స్టేడియంలో సంక్రాంతి సంబరాలు

బ్రోచర్ ఆవిష్కరించిన మంత్రి రజిని తదితరులు 8లో

రాజధానిలో భోగి మంటలు

హాజరుకానున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని ప్రాంతం మందడం గ్రామంలో ఆదివారం జరిగే సంక్రాంతి భోగి మంటల కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు, జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ పాల్గొననున్నారు. మందడం లోని గోల్డెన్ రూల్ హైస్కూల్‌లో ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు భోగి వేడుకలు నిర్వహించనున్నట్లు అమరావతి రైతు ఐక్య కార్యాచరణ సమితి (జెఎసి) శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, అమరావతి రాజధాని వ్యతిరేక ఉత్తర్వుల ప్రతులను భోగి మంటల్లో వేసి తగుల బెట్టడం జరుగుతుందని, రైతులు, రైతు కూలీలు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని ప్రకటనలో పేర్కొంది.

నరసరావుపేట సమ్మె శిబిరంలో పాల్గొన్న అంగన్వాడీలు

పెదకాకానిలో అంగన్వాడీలకు మద్దతు తెలిపి ప్రసంగిస్తున్న డి రమాదేవి

అంగన్వాడీ పోరు ఉధృతం

హామీలు అమలు చేయమంటే నోటీసులా ... మండిపడుతున్న నాయకులు, అంగన్వాడీలు

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

అంగన్వాడీలు కొత్తగా ప్రభుత్వాన్ని ఏమి కోరడం లేదని ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి ప్రతిపక్ష నేత హోదాలో గత ఎన్నికల ప్రచారంలో చేసిన వాగ్దానం అమలు చేయమని మాత్రమే అడుగుతున్నారని అంగన్వాడీల డిమాండ్లు తప్పేమీ కాదని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ పేర్కొన్నారు. అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నరసరావుపేట ధర్నా చౌక్ వద్ద అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 33వ రోజుకు చేరుకుంది. అంగన్వాడీల సమ్మెకు సంఘీభావం తెలిపి గుంటూరు విజయకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీలకు అమలు చేస్తామని చెప్పిన హామీల అమలు చేయకుండా నోటీసులు అందజేసి ఎస్మా చట్టాన్ని ప్రయోగించడాన్ని పూర్తిగా తప్పు పట్టారు. ఎస్మా చట్టాన్ని ప్రయోగించినా షోకాజు నోటీసులు ఇచ్చినా సమ్మె విరమించేది లేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసే హక్కు రాజ్యాంగం కల్పించిందనే విషయాన్ని ప్రభుత్వం గ్రహించి అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు నోటీసులు ఇచ్చే విధుల్లో చేరకపోతే ఉద్యోగాలు పోతాయని బెదిరించే అధికారులు అరకొర వేతనాలతో విశేష సేవలు అందిస్తున్న అంగన్వాడీలకు మద్దతు తెలపాలన్నారు. వ్యవసాయ నల్ల చట్టాలపై ఢిల్లీలో రైతాంగం చేసిన పోరాటం స్ఫూర్తిగా అంగన్వాడీలు కూడా పోరాటం చేసి తమ హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మె చేపట్టిన అంగన్వాడీలను భయభ్రాంతులకు గురి చేసేందుకు ప్రభుత్వం అట్టహాసంగా అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టించిందని ఆయా సెంటర్లలో ఉన్న సచివాలయ, ఇతర సిబ్బంది గుడ్లు మాత్రమే పంపిణీ చేసి తాళాలు వేసి వెళ్లిపోతున్నారని పిల్లలను సెంటర్లకు తీసుకెళ్లడం వారి ఆలనా పాలనా చూసే పరిస్థితి లేదని కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై రాధాకృష్ణ పేర్కొన్నారు. సమ్మెకు సంఘీభావం తెలిపిన మాట్లాడుతూ వెట్టి చాకిరీ చేస్తున్నామని కష్టాన్ని తగిన వేతనాలు ఇవ్వాలని జీవన అవసరాలకు సరిపడా వేతనాలు ఇవ్వమని అడుగుతుంటే పెంచినప్పుడు మాత్రమే

2లో

పోలీసులు స్వాధీనం చేసుకున్న వెండి, బంగారు ఆభరణాలు

అంతర్ రాష్ట్ర దొంగలు ముఠా అరెస్టు

13 మంది నిందితులు అరెస్టు - 80 లక్షలు చోరీ సొత్తు స్వాధీనం

- ప్రధాన నిందితుడు సత్యానందం పై పీడీ యాక్ట్
- కేసును ఛేధించిన పోలీసు అధికారులకు రివార్డులు
- పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి

ప్రజాశక్తి- దాచేపల్లి

రాష్ట్రం లోని వివిధ జిల్లాలతో పాటు తెలంగాణ లోని నల్గొండ జిల్లాలో పలు దొంగతనాలకు పాల్పడిన 13 మంది అంతర్ రాష్ట్ర దొంగల్ని అరెస్టు చేసి, వారి వద్ద నుండి భారీగా చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం దాచేపల్లి పోలీసు స్టేషన్ లో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. రెంటచింతల మండలం గోలి గ్రామానికి చెందిన పొన్నూరి చిన సత్యానందం అనే పాత నేరస్థుడు వివిధ ప్రాంతాలకు చెందిన నేరాలకు పాల్పడే కొందరిని కూడగట్టి రాష్ట్రంలోని పల్నాడు, బాపట్ల, కాకినాడ, ప్రకాశం జిల్లా తో పాటు తెలంగాణ లోని నల్గొండ జిల్లా మిర్యాలగూడ ప్రాంతంలో పలు దొంగతనాలకు పాల్పడినట్లు ఎస్పీ తెలిపారు. పై ప్రాంతాల్లో 25 చోట్ల దొంగతనాలకు పాల్పడినట్లు ఎస్పీ తెలిపారు. చోరికి గురైన సుమారు రూ.80 లక్షల విలువైన 4 కార్లు,15 ద్విచక్ర వాహనాలు,850 గ్రాముల బంగారం,2.5 కేజీల వెండి ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు.

ప్రధాన నిందితుడు సత్యానందం 2లో

మీడియాతో మాట్లాడుతున్న పల్నాడు జిల్లా ఎస్‌పి రవిశంకరరెడ్డి

పోలీసులు స్వాధీనం చేసుకున్న కార్లు, మోటారు సైకిళ్లు

అంతర్ రాష్ట్ర దొంగలు ముఠా అరెస్టు

(మొదటిపేజీ తరువాయి)

పై పలు ప్రాంతాల్లో అనేక కేసులు ఉన్నా య న్నారు. ఇతను కరడుగట్టిన నేరస్థుడని, ఇతని పై పీడీ యాక్ట్ నమోదు చేస్తున్నట్లు పేర్కొన్నారు. చిన్న వయసు లోనే హత్య నేరానికి పాల్పడి జైలుకు వెళ్ళిన సత్యానందం జైలులో పరిచయమైన గురజాలకు చెందిన రుద్రాల సురేష్, మహంకాళి గణేష్,ఎక్కలూరి నరేష్, గురజాల మండలం జంగమేశ్వర పురం కు చెందిన షేక్ జానీ భాషా, దాచేపల్లి మండలం పెదగార్లపాడుకు చెందిన షేక్ ఇమాంసా, దాచేపల్లి కి చెందిన మిర్యాల శ్రీకాంత్ తో పాటు మరో 7 గురిని కూడగట్టి కార్లు, ద్విచక్ర వాహనాలు, ఇళ్ళ లో దొంగతనాలకు పాల్పడి వెండి, బంగారు ఆభరణాలు దొంగతనం చేసినట్లు ఎస్పీ వివరించారు.గురజాల డిఎస్పీ పల్లంరాజు ఆధ్వర్యంలో దాచేపల్లి సిఐ సురేంద్ర బాబు సిబ్బంది తో కలిసి కేసు ను ఛేధించి చోరీ సొత్తు రికవరీ చేసారన్నారు.కేసు లో చాకచక్యంగా వ్యవహరించిన దాచేపల్లి సిఐ సురేంద్ర బాబు,ఎస్ఐ లు నాగరాజు, సంధ్యారాణి, మాచవరం ఎస్ ఐ సమీర్ భాషా, కానిస్టేబుల్, హెూంగార్డులను ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.వీరందరికి రివార్డులు అందజేశారు.

కాజలో కొనసాగుతున్న ఆటల పోటీలు

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

మండలంలోని కాజా గ్రామంలో డివైఎఫ్ఐ, ఐద్వాల ఆధ్వర్యంలో ఆర్దల సూర్యనారాయణ క్రీడా ప్రాంగణంలో అప్పికట్ల శ్రీనివాసరావు, సింహాద్రి బసవ పున్నయ్య స్మారక సంక్రాంతి ఆటల పోటీలను శుక్రవారం రాత్రి ప్రారంభించారు. 12 నుండి 15 వరకు ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయా కమిటీలు తెలిపాయి. పోటీలను డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కృష్ణ కాంత్, డి ఆర్ డి ఓ శాస్త్రవేత్త టీ గిరిధర్ గోపాల్, ఐద్వా నాయకులు సింహాద్రి సుమ, ఆర్దల శ్యామల జ్యోతి ప్రారంభించారు. శనివారం డాన్స్ బేబీ డాన్స్, పాటలు, వాలి బాల్, చెస్, షటిల్ పోటీలు ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు బొమ్ము త్రికేష్, దొడ్డక వి ఎస్ నరేష్, సింహాద్రి భూపాల్, గాదె సంజయ్, మాణిక్యాల రాజేష్, ఆర్దల సాయి ప్రసాద్, ఐద్వా నాయకులు నిర్మల, గాదె సుధారాణి, ఎస్ శిరీష, జయశ్రీ, అప్పికట్ల ప్రకాష రావు, సింహాద్రి ఆదిశేఖర్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకలుగా అభివృద్ధి చేయాలి

రాజకీయ పార్టీలు ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చాలి : ప్రజారోగ్య వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ కెవిఎస్ సాయి ప్రసాద్

ప్రజాశక్తి-మంగళగిరి

అన్ని రాజకీయ పార్టీలు రానున్న ఎన్నికల మేనిఫెస్టోలో మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రి ని 100 పడకలుగా అభివృద్ధి చేస్తామంటూ హామీని చేర్చాలని ప్రజారోగ్య వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు, 100 పడకల ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి సాధన కమిటీ కన్వీనర్ డాక్టర్ కె.వి. ఎస్. సాయి ప్రసాద్ అన్నారు. గత 25 సంవత్సరాలుగా మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి విషయంలో పాలకులు దున్నపోతుపై వాన పడ్డ చందంగా నిర్లక్ష్యంగా వ్యవహరించారని విమర్శించారు. మంగళగిరి నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రికి ప్రజారోగ్య వేదిక పిలుపు మేరకు శనివారం కంప్యూటర్, ఇనుప సామాగ్రిని ప్రముఖ ఆడిటర్ దామర్ల నరసింహారావు సతీమణి నాగమణి సొంత ఖర్చులతో కొనుగోలు చేసి అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కె వి ఎస్ హరిప్రసాద్ మాట్లాడుతూ, డాక్టర్ ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్న సమయంలో 1986 లో మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించి ప్రారంభించారని గుర్తు చేశారు. కొద్ది కాలం వరకు ఆసుపత్రి అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ చూపారని ఈ కారణంగానే ఇన్ పేషెంట్లు ఎక్కువగా ఉండేవారిని సర్జరీలు కూడా జరిగేవని తెలిపారు. ఆ తరువాత నుండి ప్రభుత్వ ఆసుపత్రి పాలకుల నిర్లక్ష్యానికి గురవుతూ వచ్చిందని పేర్కొన్నారు. ప్రజారోగ్య వేదిక 100 పడకల సమగ్ర ఆస్పత్రి సాధన కమిటీ కృషి వల్ల గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఆపరేషన్ థియేటర్, లేబర్ రూమ్, మరుగుదొడ్ల నిర్మాణం జరిగిందని చెప్పారు. ప్రస్తుత వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వ హయాంలోనూ ఆరోగ్యశాఖ మంత్రి, హెల్త్ సెక్రటరీ లను కలిసామని పేర్కొన్నారు. డిఎంఈ పరిధిలో ఉన్న ఈ ఆసుపత్రిని వైద్య విధాన పరిషత్ కు మార్చాలని తాము కృషి చేస్తున్నప్పటికీ, పట్టించుకున్న వారు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజారోగ్య వేదిక ఆధ్వర్యంలో గతంలో ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలు నాటితే వాటిని కొందరు పీకి వేశారని తెలిపారు. అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లు మంగళగిరి పరిధిలో 9 ఉన్నాయని సాకుగా చూపుతున్నారని అన్నారు. దీనిని రిఫరల్ ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తే ఇక్కడికి వచ్చే రోగులు గుంటూరు, తెనాలి ప్రభుత్వ ఆసుపత్రులకు వైద్యం కోసం వెళ్లాల్సిన అవసరం ఉండదని అన్నారు. ఒక గైనకాలజిస్ట్, ఆప్తమాలజిస్ట్, జనరల్ సర్జన్, జనరల్ మెడిసిన్, పీడియాట్రిస్ట్, ఎనస్థీషియన్ ఇలా ఆరుగురు వైద్య నిపుణులు ఉండాల్సిన ఆసుపత్రికి గత 25 ఏళ్లుగా ఒకే ఒక వైద్యులు ఉండటం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా నిర్లక్ష్యాన్ని వీడి 100 పడకల ఆసుపత్రిగా మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేసి, వైద్యుల పోస్టులను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఆసుపత్రి అభివృద్ధికి నారా లోకేష్ హామీ : డాక్టర్ వంశీ

మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారని ఎన్నికల మేనిఫెస్టో లో చేర్చుతామని చెప్పారని ప్రజారోగ్య వేదిక కోశాధికారి దంత వైద్య నిపుణులు డాక్టర్ వంశీ తెలిపారు. ఇటీవల లోకేష్ కలిసిన

మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రికి కంప్యూటర్, ఐరన్ సామాగ్రిని అందజేసిన నాగమణి

సందర్భంలో ప్రభుత్వ ఆసుపత్రి సమస్య గురించి ఆయనతో చర్చించామని లోకేష్ సానుకూలంగా స్పందించారని అన్నారు. రెండు లక్షల మంగళగిరి జనాభా కు 30 పడకలు ఆసుపత్రి అందులోనూ అధ్వాన్నంగా ఉండటం బాధాకరమని అన్నారు.

ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి : నాగమణి

మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన ఆడిటర్ నరసింహారావు సతీమణి నాగమణి పిలుపు నిచ్చారు. భవిష్యత్తులోనూ ఆసుపత్రి అభివృద్ధికి తన సహకారం అందిస్తానని పేర్కొన్నారు.

ఆసుపత్రి కూలిపోయే దశలో ఉంది : డాక్టర్ గీతా పద్మజ

మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రి వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని తాము కూడా పోరాడుతున్నామని ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారిణి డాక్టర్ గీతా పద్మజ అన్నారు. ప్రస్తుతం ఆసుపత్రి భవనం కూలిపోయే దశలో ఉందని దీనిని కూల్చివేసి కొత్త భవనం నిర్మాణానికి కృషి చేస్తున్నామని, ఇప్పటికే ఉన్నతాధికారులకు లేఖలు రాశామని అన్నారు. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ఇటీవల మార్చురీ బాక్సు, ఏసీ అందించారని గుర్తు చేశారు. మెడికల్ రిపోర్టుల కోసం ఇబ్బందిగా ఉందని అడిగిన వెంటనే దాత నాగమణి ముందుకు వచ్చి కంప్యూటర్, ఐరన్ సెట్స్ అందజేసినందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు చెంగయ్య, రవి, బాలకృష్ణ, నిర్మల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వివి ప్రసాద్, ప్రజా ఆరోగ్య వేదిక నాయకులు ఎం నాగేశ్వరరావు, బాలకష్ణ మాస్టర్ రాజేష్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు స్నేహా రాజ్, సీనియర్ అసిస్టెంట్ సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ పోరు ఉధృతం

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతున్న రాధాకృష్ణ

వేతనాలు తీసు కోవాలని అప్పటివరకు ప్రశ్నించకుండా పడి ఉండాలనే విధంగా ప్రభుత్వ వ్యవహార శైలి ఉందన్నారు. తిరుగుబాటు చేసినా , ఆందోళన కార్యక్రమాలు చేపట్టినా,సమ్మె చేసినా వేతనాలు పెంచేది లేదని నిస్సందేహంగా ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు వస్తే పథకాలు అమలు చేస్తామని అవసరమైతే రెట్టింపు పథకాలు అమలు చేస్తామని రకరకాల హామీలు ఇస్తున్నాయని రాష్ట్రంలో 30 లక్షల మందికి సేవలు అందిస్తున్న స్కీం వర్కర్లక సమస్యలు ఎందుకు పరిష్కరించడం లేదని మండిపడ్డారు. అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వం దిగిరాకపోతే రాజకీయ పార్టీలు మద్దతు కూడగట్టుకొని ప్రత్యక్ష కార్యచరణకు దిగు తామని హెచ్చరించారు. సమ్మెకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ ఆంజనేయ నాయక్, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటూరు మల్లేశ్వరి, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి శివకుమారి, ఎంఐఎం కర్నూలు జిల్లా ఇంచార్జ్ జాన్ సైదా,గుంతకల్లు ఇంచార్జ్ మహబూబ్ బాషా తదితరులు సంఘీభావం తెలిపి ప్రసంగించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కెపి మెటిల్డా దేవి, యూనియన్ నాయకులు బి నిర్మల,బివి రమణ, కవిత, డి.మాధవి, డి.సాయి, యు.పద్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని రూరల్ :కోటి సంతకాలతో సీఎం ప్యాలస్‌ను ముట్టడిస్తామని రాష్ట్ర ఐద్వా ప్రధాన కార్యదర్శి రమాదేవి హెచ్చరించారు. శనివారం మండల కేంద్రమైన పెదకాకాని సమ్మె శిబిరాన్ని ఆమె సందర్శించి మద్దతు తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపినేని శివాజీ అధ్యక్షతన రమాదేవి మాట్లాడుతూ అంగన్వాడీల చేత వెట్టి చాకిరి చేయించుకుంటూ వారికి కనీస వేతనాలు ఇవ్వడంలేదని, ప్రభుత్వం అంగన్వాడీల పట్ల చిన్నచూపు చూస్తుందని మండిపడ్డారు. అంగన్వాడి మాటలతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను విమర్శించారని అన్నారు. అధికారంలోకి రాగానే తెలంగాణ కంటే అదనంగా వెయ్యి రూపాయలు జీతం చెల్లిస్తానని ఎన్నికల ముందు వాగ్దానం చేసిన జగన్మోహన్ రెడ్డి తీరా గెలిచాక మోసం చేశారని ధ్వజమెత్తారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలన్నారు. గ్రాడ్యుటీపై తక్షణమే సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని, మినీ సెంటర్లను,ప్రధాన కేంద్రాలుగా మార్చాలని,రిటైర్మెంట్ బెనిఫిట్ రూ. 5 లక్షల పెంచాలని, పెండింగ్ లో ఉన్న బిల్లులు, ఇతర బకాయలను వెంటనే చెల్లించాలన్నారు. అనంతరం కోటి సంతకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు

ప్రజాశక్తి-క్రోసూరు :క్రోసూరులో సమ్మెలో పాల్గొన్న అంగన్వాడీలకు రైతుసంఘం పల్నాడు జిల్లా ప్రధానకార్యదర్శి ఏపూరి గోపాలరావు, మద్దతు తెలిపి ప్రసంగించారు. ఇప్పటికి 6 సార్లు చర్చలు జరిగినప్పటికీ ముఖ్యమైన డిమాండ్ల గురించి మాట్లాడకుండా ప్రభుత్వ ప్రతినిధులు ముఖ్యంగా సజ్జల రామకష్ణారెడ్డి , బొత్స సత్యనారాయణ ల వైఖరి ఒకే పద్ధతిలో ఉందని , కేవలం అంగన్వాడీల పట్ల మేము సానుకూలంగానే ఉన్నామని ప్రజలకు తప్పుడు సమాచారాన్ని పంపడం కోసం మాత్రమే చర్చలు జరుపుతున్నారని

క్రోసూరులో సమ్మెకు మద్దతు తెలిపి ప్రసంగిస్తున్న యుటిఎఫ్ నేత ప్రేమ్ కుమార్

అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 5 సంవత్సరాలకు ఒకసారి మాత్రమే జీతాలు పెంచుతామని మాట్లాడటం విడ్డూరంగా ఉందని , మరి ప్రజల నిత్యవసర సరుకులు గాని , కరెంటు చార్జీలు గాని , ఆస్తి పన్నులు గాని ఆర్టీసీ చార్జీలు లాంటివి ఈ నాలుగు సంవత్సరాలలో 5,6 సార్లు ఎలా పెంచాలో చెప్పాలని అన్నారు. యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు పి ప్రేమ కుమార్ మాట్లాడుతు అంగన్వాడీల పోరాటం దేశం మొత్తం కార్మిక వర్గానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి రవిబాబు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె.ప్రకాష్ , మండల అధ్యక్ష , కార్యదర్శులు జి.లూక , ఖాజావలి , మండల గౌరవాధ్యక్షులు కుంభ శ్రీనివాసరావు, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బి.నరసింహారెడ్డి , గోవింద్ రెడ్డి ఇతర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి పెదనందిపాడు రూరల్ : పెదనందిపాడు లో అంగన్వాడీలు చేస్తున్న సమ్మె శనివారంకు 33వ రోజుకు చేరుకున్నది. సమ్మె శిబిరంలో అంగన్వాడీలు ముగ్గులు వేసి తమ నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమానికి మండల సంఘ అధ్యక్షురాలు శివకుమారి కార్యదర్శి శ్రీదేవి నాయకత్వం వహించారు

పెదనందిపాడులో

మట్టి క్వారీలో గొర్రెల కాపరి మృతి

ప్రజాశక్తి-అమరావతి: మండల పరిధిలోని ఎండ్రాయి -లేమల్లె మధ్య సుబ్బయ్య మట్టి క్వారీలో ప్రమాదవశాత్తు జారి పడి గొర్రెల కాపరి జానపాడు వీరాంజనేయులు (36) శనివారం మృతి చెందాడు. వారి చుట్టుపక్కల ఎలాంటి ప్రమాదకర హెచ్చరిక బోర్డు లేక పోవడం అతని మృతికి కారణ మని సహ గొర్రెల కాపర్లు తెలి పారు. సంఘటనా స్థలానికి సిఐ ఎవి బ్రహ్మం వెళ్లారు. వీరాం జనేయులు మృతదేహం కోసం గాలింపు చర్యలు చేప ట్టారు.

మతిస్థిమితంలేని వ్యక్తి మిస్సింగ్ కేసు

ప్రజాశక్తి-మాచర్ల: మానసిక స్థితి సరిగా లేని గనపల్లి మరియదాసు గురు వారం నుండి కనిపించటం లేదని అతని బంధువలు పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పిడబ్ల్యూడి కాలనీకి చెందిన మరియదాసు కనిపించటం లేదన్నారు. మరియ దాసు అచూకి తెలిసిన వారు అర్బన్ సిఐ శరత్‌బాబు నంబరు 9440796240, బంధువుల నంబరు 8008057048కి సమాచారం ఇచ్చి తగిన బహుమతి అందుకోవాలన్నారు.

పేకాట స్థావరంపై దాడి

ప్రజాశక్తి-దుగ్గిరాల: మండలంలోని మంచికలపూడిలోని ఓ ఇంటి ఆవరణలో శనివారం సాయంత్రం పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులో తీసుకొని వారి వద్ద నుండి రూ.1,05,121 నగదు ఆరు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌ఛార్జ్ ఎస్సై, ట్రైనీ డిఎస్పి పి.గీతకుమారి తెలిపారు. పక్కా సమాచారంతో తన సిబ్బందితో దాడి చేసి వారిని అదుపులో తీసుకున్నారు .మండల పరిధిలో సంక్రాంతి సందర్భంగా కోడి పందాలు వేసిన పేకాట ఆడిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.

పేకాట, కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-అమరావతి

సంక్రాంతి పండుగ సందర్భంగా మండల వ్యాప్తంగా ఎవరైనా కోడిపందేలు, పేకాట, తదితర అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ ఏవి బ్రహ్మం హెచ్చరించారు. ఇప్పటికే పేకాట, కోడి పందేలు, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే స్థావరాలను గుర్తించామన్నారు. ఆ ప్రదేశాలలో ఎప్పటికప్పుడు పోలీస్ నిఘా ఉంటుందన్నారు. మండల వ్యాప్తంగా గతంలో కోడి పందాలు, జూదం వంటి వాటిలో పాల్గొన్న వారిని గుర్తించి పోలీస్ స్టేషన్ పరిధిలో రెవెన్యూ అధికారుల ఎదుట బైండోవర్ చేసి మరలా కోడి పందేలు ఇతర అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనకుండా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. క్షేత్రస్థాయిలో పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని, పేకాట, కోడి పందేలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలలో ఎవరైనా పాల్గొంటే వారిని ఉపేక్షించేది లేదన్నారు. పొలాల్లో, రహస్య ప్రదేశాల్లో కోడి పందేలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పోలీస్ వారికి సమాచారాన్ని 100 లేదా 112 నంబర్ల ద్వారా తెలియజేయాలని కోరారు. సంక్రాంతి సంబరాల్లో యువత క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, షటిల్, బాల్ బ్యాడ్మింటన్ వంటి క్రీడలు నిర్వహించుకోవచ్చన్నారు. ప్రశాంత వాతా వరణంలో పండుగ సంబరాలు నిర్వహించుకోవాలని ప్రజలకు సిఐ సూచించారు.

ఎన్నికల విధులకు టీచర్ల వివరాలు

ప్రజాశక్తి-రెంటచింతల

రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు టీచర్ల వివరాలను జిల్లా విద్యాశాఖకు పంపినట్లు ఎంఈఓ-2 శివనాగేశ్వరరావు తెలిపారు. ఎన్నికల విధులకు టీచర్ల సేవలను వినియోగించ కోవాలని నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ఈ వివరాలను సేకరించి యన్ ఐ సి(నేషనల్ ఇన్ఫర్మేషన్ సెంటర్) ద్వారా పంపామన్నారు మండలంలో ప్రభుత్వ,ఎయిడెడ్ పాఠశాలలలో 162 మంది పనిచేస్తున్నారని, వీరిలో 146 మంది టీచ ర్లకు సంబం ధించి న సమాచారం వంపి నట్లు చెప్పారు.

మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు మండలం కొండమూదిలో శనివారం దేవరపల్లి పుల్లయ్య అక్రమంగా మద్యం విక్ర యిస్తున్నాడన్నా సమాచారంతో పొన్నూరు సెబ్ అధి కారులు దాడి చేసి అతన్ని అదుపులోకి తీసు కొని అతని వద్ద 27 క్వాటర్ బాటిళ్లు స్వాధీన పరచుకున్నట్లు సిఐ సుకన్య తెలిపారు కేసు నమోదు చేసి త్వరలో కోర్టుకు హాజరు పరుస్తామని తెలిపారు. ఎస్సై గీతిక సిబ్బంది పాల్గొన్నారు .

ఏడుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్

ప్రజాశక్తి-తెనాలి: పేకాట శిబిరం పై రూరల్ పోలీసులు శనివారం దాడి చేశారు. రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం తేలప్రోలు గ్రామ శివారు డంపింగ్ యార్డ్ వద్ద కోతముక్క ఆడుతున్న శిబిరంపై పోలీసులు దాడి చేసి, ఏడుగురు జూదరులను అదుపులోనికి తీసుకున్నారు. వారి నుంచి రూ.1750 నగదు, మూడు ద్విచక్ర వాహనాలు, సెల్ఫోన్లు స్వాధీనం చేసుకుని, సీజ్ చేశారు. కేసు నమోదు చేసి, కోర్టుకు హాజరపరచనున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

ధరలు అదుపులో ప్రభుత్వం విఫలం: టిడిపి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

నిత్యావసర సరుకులు ధరలు అదుపుచేయటంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందని సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు. సంక్రాంతి సందర్భంగా సత్తెనపల్లి రఘురాంనగర్ లో ముగ్గుల పోటీలు శనివారం నిర్వహించారు. కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ముగ్గల పోటీల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రముఖ వైద్యులు పోట్ల అరుణకుమారి న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి గద్దె భూలక్ష్మికి వాషింగ్ మిషన్ అందజేశారు. మిగిలిన వారికి మిక్సీలు అందించారు..ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త దరువురి నాగేశ్వరరావు కార్యనిర్వాహక కార్యదర్శి యెల్లినేడి రామస్వామి,రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, టౌన్ పార్టీ ప్రధాన కార్యదర్శి జానీబాబు పాల్గొన్నారు.

చంద్రబాబుపై కక్ష సాధింపు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

చంద్రబాబు నాయుడుపై 13 అక్రమ కేసులు పెట్టిన ఆధారాలు చూపలేక కోర్టులో నిలవలేదని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు అన్నారు.ఈ మేరకు శనివారం టిడిపి జిల్లా కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం తథ్యమని వైసిపి అక్రమాలను నిగ్గు తేలుస్తామన్నారు.

ప్రజలు అండగా ఉండాలి

ప్రజాశక్తి-మాచర్ల

రాష్ట్రంలో వ్యక్తి స్వేచ్ఛ, శాంతి స్థాపన, సమగ్ర అభివృద్ధి కోరకు ప్రజాస్వామ్యన్ని పునరుద్ధరణకు తెలుగుదేశం పార్టీని రానున్న ఎన్నికలలో గెలిపించుకునే కర్తవ్యన్ని ప్రజలు స్వీకరించాలని పార్టీ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. గుండ్లపాడు గ్రామంలో హత్యకు గురైన తోట చంద్రయ్య ద్వితీయ వర్దంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

మహారాజ శ్రీ బాపట్ల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో..

I.A .780/2016.
in
O.S.107/2014.

Between:
సయ్యద్ అరుణ్, వగైరాలు ...... పిటీషనర్స్.
and
నిశ్శంకర @ నిశ్శంకరరావు శివయ్య (died)
వగైరాలు .... రెస్పాండెంట్స్.

To
R4) నిశ్శంకర అనంతమ్మ, W/o (లేటు) నిశ్శంకర శివయ్య,R/o సాతులూరు,నాదెండ్ల మండలం,గుంటూరు జిల్లా.
R5) జానపాటి లక్ష్మీ ప్రసన్న ,W/o లక్ష్మయ్య, సాతులూరు, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా.

ఈ దావాలోని 1వప్రతివాది అయిన నిశ్శంకర @ నిశ్శంకరరావు శివయ్య దావా నిల్వలో ఉండగా చనిపోయ్యిన కారణంచేత, వాదులు I.A.780/2016 దాఖలు చేసి, 1వప్రతివాది వారసులైన 4,5 రెస్పాండెంట్స్‌లకు అనేక పర్యాయ ములు నోటీసులు పంపి ననూ తీసుకొనక, ఉద్దేశపూర్వకంగా తప్పుకొని తిరుగుచున్నారు. కావున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా ది : 05-02-2024 తేదిన ఉదయం 10-30 గంటలకు పైకోర్టులో 4,5 రెస్పాండెంట్స్ స్వయంగాగానీ, అడ్వకేట్ గారి ద్వారా గానీ హజరై ఆక్షేపణలు తెలియపరచవలెను. లేని యెడల, శ్రీ కోర్టు వారు పైదావాలోని I.A.780/2016 ను మీ పరోక్ష మున తీర్మానం చేయుదురు.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ : 05-02-2024

C.V.ప్రవీణ్ కుమార్,
పిటీషనర్స్ తరఫు అడ్వకేట్, బాపట్ల.
సెల్: 9398470685.

IN THE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
O.S.No. 762/2020

Between :
Bommareddy Rajasekhar Reddy ....Plaintiff
AND
M/s Sri Vijetha Constructions (Regd. Firm) Guntur Rep. by its Mg. Partner, Balabadrapatruni Varun Vamsi
and 11 others .... Defendants

DEFENDANTS No.4, 9 & 10
D4 : Balabadrapathruni Siva Prasad, S/o Gurunatha Rao, Hindu, aged about 60 years, Business, R/o. D.No. 5-67-7, 5/20, Brodipet, Guntur city, Guntur District.
D9: Sriram Mahendra babu, S/o Kameswara Rao, Hindu, aged 50 years, Business, R/o D.No. 14-5-52/1, Islampet, Bapatla Town, Guntur district.
D10 : Thavva Kamal Tej, S/o Bala Venkata Rao, Hindu, aged about 34 years, Properties, R/o D.No. 1-1373, Aswini Children Hospital, Bhagavatulavari Street, Opp : to Bus Stand, Mangalagiri Town.

The above said suit stands posted for appearance of the defendants 4, 9, 10 on 06-02-2024 to answer the claim of the plaintiff either in person or through their Advocate at 10-30 A.M. onwards.

Vijayawada
Dt : 12-01-2024

B.Koti Reddy, B.Sc., B.L.,
B.S. Ratnakar Reddy, B.com., B.L.
Advocates
Ammana Estates, Governorpet,
Vijayawada - 520002.
Ph : 9490148500

మహారాజశ్రీ కందుకూరు ప్రిన్సిఫల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S.No. 515 / 2019

వెన్నపూస మాలకొండయ్య - వాది
-Vs-
వెన్నపూస చిన ఓబులు
మరియు వగైరాలు - ప్రతివాదులు

To,
D2- **వెన్నపూస వెంకట రెడ్డి,** S/o **రామయ్య,**
R/o డోర్ నెంబరు 17-172, లక్ష్మీ నరసింహపురం గ్రామం, అంకిరెడ్డిపాలెం పోస్టు, నల్లపాడు మండలం, గుంటూరు జిల్లా.

అయ్యా,

పై నెంబరు దావాలోని పరిహారం డిక్రీకోరి మీ మీద వాది దావా దాఖలు చేసియుండుట వలన మీరు స్వతహాగా గానీ, మీ నుంచి సంపూర్ణముగా సంజాయిషీ పొందిన లాయర్ ద్వారా గానీ సదరు దావా ప్రత్యుత్తరములు చెప్పగలందులకు **తే24-01-2024దిన** వాయిదా వేయబడి ఉన్నది. కావున పై తేదీన **ఉదయం గం|| 10.30 నిమిషములకు** పై కోర్టువారి ఎదుట హాజరై మీ సంజాయిషీని వ్రాతమూలకంగా తెలుపుకొనవలసినదిగా మిమ్మల్ని ఆదేశించడమైనది. పై తేదీ యందు మీరు హాజరు కాకుండా తప్పినయెడల మీ పరోక్షమందు పై దావాను తీర్మానించెదరు.

వాయిదా: **24-01-2024**

(పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

శ్రీ పెన్నా కృష్ణయ్య
శ్రీ నాదెళ్ళ యల్లమందరావు
వాది తరపు అడ్వకేట్లు
కందుకూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో నరసరావుపేట
ఓ.యస్. 90/2023

Between:
కొత్తూరి శివశంకరరావు ... వాది
మరియు
అమరా సుధారాణి మరియు ముగ్గురు అదర్స్ ... ప్రతివాదులు

To,
4వ ప్రతివాది
అమరా వంశీ S/o వెంకటేశ్వరరావు (లేటు)
R/o ఫ్లాట్ నెం. 501, సిరి ఎస్టేట్,
శారదాంబ థియేటర్ వెనుక, ప్రకాష్ నగర్,
నరసరావుపేట, పల్నాడు జిల్లా.

పై నెంబరు దావాలో వాది మీపైన ప్రామిసరీ నోటు దావా దాఖలు చేయగా, మీకు ఎన్ని పర్యాయాలు నోటీసులు పంపించిననూ మీకు ముట్టనందున సబ్టిట్యూట్ సర్వీసు ద్వారా, పేపర్ ప్రకటన ద్వారా ది. 24-01-2024 కి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10:30 ని.లకు మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల Ex-parte చేసి మీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలియచేయటమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం
వాయిదా ది. 24-01-2024

పంగులూరి ఆంజనేయులు చౌదరి, అడ్వకేట్
నరసరావుపేట, పల్నాడు జిల్లా.

మహారాజశ్రీ 5వ అదనపు జిల్లా కోర్టు జడ్జి : గుంటూరు
ఐ.ఎ. నెం. 119/2023 ఇన్ ఓ.యస్.నెం. 61/2006

బిట్వీన్ :
అడపా వెంకట గౌతమి ...పిటీషనర్ / ప్లెయింటిఫ్
మరియు
1) అడపా కృష్ణవేణి
2) అడపా వెంకటరమణి
3) అడపా వెంకట రత్న రాకేష్
4) అడపా వెంకట సుబ్బమ్మ
...రెస్పాండెంట్స్/ డిఫెండెంట్స్

To,
R1) అడపా కృష్ణవేణి, భర్త: లేటు అడపా వెంకట శ్రీనివాసమూర్తి
R2) అడపా వెంకట రమణి, తండ్రి : లేటు అడపా వెంకట శ్రీనివాసమూర్తి
R3) అడపా వెంకట రత్న రాకేష్ తండ్రి : లేటు అడపా వెంకట శ్రీనివాసమూర్తి
All are R/o డోర్ నెం. 25-3-78, అడపా వారివీధి, ఆర్.అగ్రహారం, గుంటూరుసిటీ, జిల్లా - 522001
R4) అడపా వెంకట సుబ్బమ్మ,
భర్త : లేటు వెంకట రమణారావు, ఆర్/ఓ, డోర్ నెం. 25-3-110-ఎ, అడపావారివీధి, ఆర్.అగ్రహారం, గుంటూరుసిటీ, జిల్లా - 522001

పై నెంబరు దావాలో రెస్పాండెంట్స్ అయిన మీపై పైన తెలిపిన గౌరవ 5వ అదనపు జిల్లా కోర్టులో పిటీషనర్ మీపై **ఐ.ఎ. నెం. 119/2023** దాఖలు చేసుకొని సదరు పిటీషన్‌లో రెస్పాండెంట్స్ అయిన మీకు నోటీసులు పంపినను ముట్టక డోర్‌లాక్ అని తిరిగి వస్తున్నందున మీకు నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని గౌరవ 5వ అదనపు జిల్లా కోర్టు జడ్జిగారు ఆర్డరు వేస్తూ ది. 02-02-2024నకు వాయిదా వేసినారు. కావున సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, లేదా మీ తరఫు అడ్వకేటు ద్వారా గానీ హాజరై పై కేసులలో మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదాతేది : 02-02-2024

యస్.మార్కండేయులు
వేల్పూరి సాంబశివరావు
పిటీషనర్స్ తరఫు అడ్వకేట్స్, గుంటూరు.
సెల్ : 9440103432.

పొలం దస్తావేజులు పోయినవి

తుళ్లూరు మండలం, రాయపూడి గ్రామము నకు చెందిన రాయపూడి రామదాసు S/o వెంకటేశ్వర్లు అను నాకు అబ్బరాజుపాలెం రెవెన్యూలో సర్వే నంబర్ 0.59 లో ఉన్న 0.98 సెంట్లు విస్తీర్ణం కలిగిన పొలంకు సంబందించిన (దస్తావేజు నంబర్లు 146 /1985,364 /1997) ఒరిజినల్ దస్తావేజులు రాయపూడి గ్రామం నుంచి తుళ్లూరు సి.ఆర్.డి.ఎ కార్యాలయం కు వచ్చుచుండగా మార్గ మధ్యలో పోయినవి.ఎంత వెతికినా దొరకలేదు.ఎవరికైనా దొరికిన యెడల ఫోన్ నంబరు 9246473248కి సంప్రదించగలరు.

IN THE COURT OF THE HONOURABLE ADDITIONAL SENIOR CIVIL JUDGE, NARASARAOPET
Debitor I.P. No.02/2024

Between:
Bapanapaill Ramalingeswara Rao ... Petitioner
Vs.
1) Chllakala Koti Rathnam
2) Tavva Edukondalu
3) Yechuri Rama Koteswara Rao
4) Gunda Srinivasa Rao
5) Koppuravuri Nageswara Rao
6) Dogiparhi Ramulu
7) Kattamuru Ramaswamy
8) Chandrapatla Ramadevl
9) Mamich Ravi Kumar
10) Kanamarlapudi Nageswara Rao
11) Bathula Vishnu Vardhana Rao
12) Bhavanasi Venkata Satyanarayana
13) Potti Venkata Mohan Rao
14) Swamy Satyanarayana
15) Grandhi Suresh Babu
16) Chllakala Pullarao
17) Kakumanu Nagalakshmi
18) Anumalasetty Venkata Chenchu Ramarao
19) P. Sankara Rao
20) Kothuri Anjaneyulu
21) Thiruveedhula Sudhakar
22) Batchu Satyanarayana
23) K. Sankar
24) Gangisetty Koteswara Rao
25) Kurapati Srinivasa Rao
26) Annam Ramu
27) N. Kamal
28) Ch. Shanmukha
29) Thiruveedhula Mallikharjuna Rao
30) N. Gopi
31) Murarisetty Srinivasa Rao
... Respondents

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై కేసులో పిటీషనరు, రెస్పాండెంట్లపై దివాళా పిటీషన్‌ను దాఖలు చేసియున్నారు. పైన తెలిపిన రెస్పాండెంట్లు గాక ఇతరులకు పిటీషనరు బాకీ ఉండియున్న యెడల సదరు పైన తెలిసిన దివాళా పిటీషను ది. 01-02-2024న వాయిదా అయివున్నది. కనుక ఎవరికైనా పిటీషనరు బాకీయున్న యెడల ఆ రోజు ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, లేదా ప్లీడరు గారి ద్వారాగానీ వారి వారి ఆక్షేపణలు తెలియజేసుకొన గలరు. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షములో శ్రీయుత కోర్టువారు తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.

వాయిదాతేది : 01-02-2024
నరసరావుపేట
తేది : 14-01-2024

నక్కా రమేష్‌బాబు,
శ్రీమతి కోటేశ్వరమ్మ,
పిటీషనరు తరఫు న్యాయవాదులు,
చిలకలూరిపేట.
సెల్ : 9848850512, 94412 76128

సత్తెనపల్లిలో మాట్లాడుతున్న రాధాకృష్ణ,చిలకలూరిపేటలో యుటిఎఫ్ యూనియన్ ఉపాధ్యాయులు, అమరావతిలో సమ్మె శిబిరం వద్ద సంపూర్ణ మద్దతు చెబుతూ పల్నాడు జిల్లా యుటిఎఫ్ నాయకులు

ముఖ్యమంత్రి నిరంకుశ ధోరణిని విడనాడాలి

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, ముఖ్యమంత్రి నిరంకుశ ధోరణిని విడనాడాలని ఎపి కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం అంగన్వాడీల దీక్షా శిబిరాన్ని సందర్శించిన ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్ల

పిడుగురాళ్లలో..

పరిష్కారం కోసం చేస్తున్న నిరసన ముఖ్యమంత్రికి కనపడటం లేదా వినపడటం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మంకు పట్టువీడి తక్షణమే అంగన్వాడీల డిమాండ్లను నెరవేర్చులని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్య దర్శి పెండ్యాల మహేష్ ,డివైఎఫ్ఐ నాయకులు జడ రాజకుమార్ , అంగన్వాడీ సంఘ నాయకులు సుజాత , అహల్య, దుర్గాభవాని, జ్యోతి, చాముండేశ్వరి ఉన్నారు .

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణములో శాఖ గ్రంథాలయం వద్ద అంగన్వాడీల నిరవధిక దీక్ష శిబిరం వద్దకు యుటిఎఫ్ యూనియన్ ఉపా ధ్యాయులు వెళ్లి తమ పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా గౌరవా ధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన కోర్కెలు తీర్చడంలో ముఖ్యమంత్రి మొండిగా వ్యవహరించడం తగదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు ఈ సందర్భంగా అంగన్వాడీలకు రూ.5 వేల నగదును అందజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ పల్నాడు జిల్లా కార్యదర్శి కె.తిరుపతి స్వామి,రాష్ట్ర కౌన్సిలర్ కె.ఆరుణ., మండల గౌరవాధ్యక్షులువి.నాగమల్లేశ్వరరావు, పట్టణ ప్రధమ కార్యదర్శి ఎ.చిన్న కేశవ పాల్గొని మద్దతు తెలిపారు.

చిలకలూరిపేట నియోజకవర్గ చరిత్రలో ఇంత పెద్ద రాజకీయ అఖిల పక్ష , గిరిజన బలహీన మైనారిటీ ప్రజా సంఘాల అఖిలపక్ష సమావేశం జరగలేదని అంగన్వాడీ ఐక్య పోరా టానికి ఇంత పెద్ద మద్దతు రావటం శుభ పరిణామాని నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఎం.రాధాకృష్ణ అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంగన్వాడీ వర్కర్లు అండ్ హెల్పర్స్ (సిఐటియు) ఆధ్వర్యంలో శనివారం అఖిలపక్ష రాజకీయ,ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని రాధాకృష్ణ ప్రారంభించారు. సమావేశానికి సిఐటియు మండల కన్వీనర్ పేరుబోయిన వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. వెంకటేశ్వరుల మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున మద్దతు ప్రకటిం చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం జిఒ2ను ఎస్మా చట్ట ప్రతులను తగల బెట్టేందుకు కూడా సహకరించాలన్నారు. అంగన్వాడీ వర్కర్ల యూని యన్ అధ్యక్షురాలు జి.సావిత్రి మాట్లాడుతూ అధికారుల ఒత్తిడి వల్ల రెండు ఇద్దరు చనిపోయారన్నారు. అనంతన నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం, టిడిపి తరపున ఎం.మల్లి బాబు, సిపిఐ నాయకులు పెలూరి రామారావు,టిడిపి మహిళ రాష్ట్ర నాయకురాలు జరీనా సుల్తానా, లోక్‌సత్తా పార్టీ నాయకులు భానుప్రసాద్ , కాంగ్రెస్ నాయకులు బేతంచర్ల కోటేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు అడపా మోహనరావు, విసికే పార్టీ నాయకులు ముత్తయ్య, సీమాంధ్ర శ్రేయాస్ పార్టీ నాయకులు షేక్ అల్లాభక్షు, జన క్రాంతి నాయకులు షేక్ గౌస్, జనసేన నాయకులు ఎస్‌కె సుభాని, రోశయ్య, సాతులూరు లోతర్, సాధులూరిబాబు ఎం. విల్సన్, తోకల కోటేశ్వం`రావు, టి .ప్రతాపరెడ్డి, జల్లుల రాజశేఖర్, ప్రజా సంఘాలు, గిరిజన, బలహీన,బడుగు వర్గాల వారు మాట్లాడారు. అంగన్వాడీల న్యాయమైన కోర్కెలు ప్రభుత్వం ఆమోదించే వరకు వారి పోరాటానికి మద్ద తుగా ఉంటా మన్నారు.

ప్రజాశక్తి-అమరావతి

చిలకలూరిపేటలో అంగన్వాడీలకు మద్దతుగా అఖిలపక్ష సమావేశం

అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ సమ్మెకు పల్నాడు జిల్లా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ సంపూర్ణ మద్దతు తెలిపింది. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరం వద్ద పల్నాడు జిల్లా యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ ఏపీ చరిత్రలోనే అంగన్వాడీల ఉద్యమం చారిత్రాత్మకమైందని అన్నారు. జులైలో వేతనాలు పెంచుతామని సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పడం అన్యాయమని అన్నారు. జీతాలు ఏ మేరకు పెంచు తారని అడుగుతున్న నాయకులపై బెదిరింపుకు పాల్పడటం సబబు కాదని ,మహిళలపై మానవత్వం లేని ప్రభుత్వమని మండిపడ్డారు. వేతనం పెంచే వరకు పోరాటం కొనసాగించాలని వారి పోరాటానికి రాష్ట్రవ్యాప్తంగా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సహాయ సహకారాలు ఉంటాయని, వారి వెంట ఉపా ధ్యాయులు ఉంటారని చెప్పారు. మండలంలో జరుగుతున్న పోరాటానికి ఎల్లవేళలా సహకరిస్తామని మండల యుటిఎఫ్ నాయకులు గుంటుపల్లి సుబ్బారావు అన్నారు. సీతారామయ్య రైతు సంఘం నాయకులు చింతల భాస్కరరావు ,సిపిఎం నాయకులు సయ్యద్ మోదిన్ వలి, వెంకటేశ్వరరాజు, సిఐటియు నాయకులు బి.సూరిబాబు సమ్మెకు మద్దతు ఇ చ్చారు.

వినుకొండలో..

ప్రజాశక్తి-వినుకొండ

స్థానిక సురేష్ మహల్ రోడ్ లోని అంగన్వాడీల సమ్మె శిబిరంలో దీక్ష కొనసాగింది.ఇప్పటివరకు అంగన్వాడీలు చాలా సహనంగా ఉన్నారని, పండగ తర్వాత తమ సత్తా చూపిస్తామని అంగ న్వాడీలు హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు హనుమంత`రెడ్డి, శివరామకృష్ణ, అంగలకుదురు ఆంజనేయులు, అంగన్వాడీ జిల్లా కోశాధికారి లక్ష్మీ ప్రసన్న ,సెక్టార్ లీడర్లు దేవి, కృష్ణ కుమారి, జి.పద్మ, జె.పద్మ, సిహెచ్ గాయత్రి, నిర్మల, డి.బీబులు, రంగలక్ష్మి, హరిత, నగరాజకుమారి, బి.శ్రీదేవి. అంజలి, పి.ఉమాశంకరి, నాగజ్యోతి నిరసన తెలిపారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలో సమ్మె శిబిరం వద్ద అంగన్వాడీలు ముగ్గులు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్‌కి అంగన్వాడీల మాటలు వినపడలేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాస రావు ,అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం మండల కార్యదర్శి దేవళ భూలక్ష్మి, అంగన్వాడీ యూనియన్ నాయకులు డి .శాంతమణి, షేక్ హజ్ర , శివరంజని , వరలక్ష్మి, ధనలక్ష్మి స్వప్న సుశీల ,నిర్మల, ఆషా, ఫీర్మమాభీ,సుశీల, బుజ్జి పాల్గొన్నారు.

మాచర్లలో..

ప్రజాశక్తి-మాచర్ల

అంగన్వాడీల సమ్మె శిబిరాన్ని నాయకురాలు ఉపారాణి ప్రారంభించి మాట్లాడారు. తాము గొంతెమ్మ కొర్కెలు కోరటం లేదన్నారు. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మెను విరమించబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిపిఐ ఎంఎల్ నాయకులు ఉల్లిగడ్డల నాగేశ్వరరావు సమ్మె సందర్భంగా ఏర్పాటు చేసిన శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. సమ్మె శిబిరంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు ఇందిర, కాకర్ల పద్మావతి, శాంతలత, కోటేశ్వరి, సుందరలీల, శారద, దుర్గా శివలక్ష్మి, రుక్మిణి, జయలక్ష్మి, శివపార్వతి, లీలావతి, వెంకటరమణ, సైదమ్మ, చిలకమ్మ, మల్లేశ్వరి పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు చెక్ అందజేస్తున్న చిత్రం

ముగ్గులు వేయడమంటే ఇష్టం : రోజా

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సంక్రాంతి సకల జనుల పండుగని, రైతులందరూ తలెత్తుకుని తిరిగేలా రాజన్న రాజ్యాన్ని సిఎం జగన్ తన పాలనలో తీసుకువచ్చాడని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి రోజా సెల్వమణి అన్నారు. రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాం బాబు ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి వైయస్సార్ సంక్రాంతి గ్రామీణ ముగ్గులు పోటీల ముగింపు కార్యక్రమానికి రోజా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా శుక్రవారం రాత్రి నిర్వహించిన ఈ కార్యక్రమంలో రోజా మాట్లాడుతూ చిన్ననాటి నుంచే తనకు ముగ్గులు అంటే చాలా ఇష్టమని, రంగులు వేసి మురిసిపోయే దానినని చెప్పారు. ఈ నియోజకవర్గంలో ముగ్గులు వేసి లక్షలు సంపాదించుకోవడం ఇక్కడి మహిళల అదృష్టమని అన్నారు. ఈ సందర్భగా అంబటి రాంబాబుపై జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై విమర్శలు చేశారు. మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ ముగ్గుల పోటీలు డబ్బు సంపాదన కోసమన్న ఆరోపణలను ఆయన ఖండించారు. ముగ్గుల పోటీలు ప్రతి ఏడాది దిగ్విజయమవుతున్నాయని కడుపు మంట, అక్కసుతోనే ప్రతిపక్ష నాయకులు తీవ్ర ఆరోపణ చేస్తున్నారని విమర్శించారు. డబ్బులకు కక్కుర్తి పడనని బురద జల్లితే భయపడనని స్పష్టం చేశారు. తనకు అనుకూలమైనా, వ్యతిరేకమైనా ఎప్పుడూ రాజకీయ చర్చల్లో ఉండటాన్ని ఆస్వాదిస్తానని చెప్పారు. ప్రతిపక్షాల విమర్శలే తనకు ఆయుధాలని వివరించారు. ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ సంక్రాంతికి ఇంతమంది మహిళలను భాగస్వామ్యం చేయటం అభినందనీయమన్నారు. అనంతరం ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ , పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరి శంకరరావు మాట్లాడారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. లక్కీ డిప్ ద్వారా లాటరీ తీసి విజేతలను ప్రకటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గుంటూరు మిర్చి యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ పాల్గొన్నారు.

సిఎంఎ ఫౌండేషన్ పరీక్షలో 'విశ్వ సాయి' విద్యార్థిని విజయం

ప్రజాశక్తి-వినుకొండ

ఆల్ ఇండియా లెవెల్ లో జరిగిన సిఎంఎ ఫౌండేషన్ కోర్సులో విను కొండలో మొట్ట మొదటి సారిగా విశ్వసాయి జూని యర్ కళాశాల విద్యార్థిని పబ్బిశెట్టి వెంకట సాయి స్నేహ విజేతగా నిలిచింది. ఈ సంద ర్భంగా కళాశాల యాజమాన్యం విద్యార్థిని, వారి తల్లి దండ్రులను, అధ్యాపకులను అభినందించారు. ఈ విద్యార్థిని సిఇసి మొదటి, రెండు సంవత్సరాల్లో కూడా స్టేట్ ర్యాంకు సాధించడంతో పాటు టౌన్‌లో ఫస్ట్ ర్యాంకు సాధించినట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ యడవల్లి శ్రీనివాస శర్మ, ప్రిన్సిపాల్ శ్రీవల్లి పావని తెలిపారు. కార్యక్రమంలో సిఇసి అధ్యాపకులు తాతా దుర్గా సాయి ప్రసాద్, లంకా మానస, ఇంగ్లీష్ అధ్యా పకులు శ్రీ పోక హనుమంతరావు సీనియర్ ఫ్యాకల్టీ బి. రాఘ వేంద్రరావు, డాక్టర్ కె.రామారావు, భారతి, సుహాసిని, శ్రావణి,విద్యార్థిని తండ్రి పబ్బిశెట్టి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

సమస్య పరిష్కరించే వరకూ ఆందోళన కొనసాగిస్తాం

33వ రోజుకు అంగన్వాడీల సమ్మె

ప్రజాశక్తి-గుంటూరు

వేతనాల పెంపు, గ్రాట్యుటీ అమలు తదితర డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె 33వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గుంటూరు కలెక్టరేట్ ఎదుట సమ్మె శిబిరంలో అంగన్‌వాడీలు 33 నంబరుతో ముగ్గులు వేసి నిరసన తెలిపారు. అలాగే సమ్మె శిబిరంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు వరుసగా 6వ రోజు కొనసాగాయి. ఈ రిలే దీక్షల్లో అంగన్‌వాడీలు డి.వేదవతి, రిహానా, టి.రాధ, యం.శివకుమారి, ఎస్.కె.నూర్జహాన్, ఎస్.కె.హుస్సేన్ కూర్చున్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం నగర అధ్యక్షులు గుంటుపల్లి రమణ, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎస్.కె.భాష, జనసేన నాయకులు ఆళ్ల హరి, గడ్డం రోశయ్య పాల్గొని సంఘీభావం తెలిపారు. అంగన్‌వాడీల సమస్యలపై ప్రభుత్వ మొండి వైఖరి తగదన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలన్నారు. అంగన్‌వాడీలపై బెదిరింపు ధోరణి మానుకోవాలని, ప్రభుత్వ సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లిలో అంగన్‌వాడీల సమ్మె 33వ రోజుకు చేరుకుంది. శనివారం సీనియర్ జర్నలిస్టు ఉన్నం వెంకటేశ్వర్లు దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సంక్రాంతిని పురస్కరించుకుని అరిసెలు, జంతికలు తదితర పిండి వంటలను అంగన్‌వాడీలకు అందజేశారు. సమ్మె విజయవంతం కావాలని ఆకింక్షించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లుతో పాటు అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు వేముల దుర్గారావు, బూరుగ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం మొండివైఖరి విడనాడి సామరస్యంగా అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్కె ఫాతిమ, తబిత పలువురు అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడికొండ

అంగన్వాడిల సమస్యల పరిష్కారం కొరకు చేస్తున్న నిరవధిక సమ్మె శనివారనికి 33 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్వాడీలు సోది అడిగి నిరసన తెలిపారు. తమ సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేసారు. కార్యక్రమంలో యడ్లపల్లి గాంధీ రాంమోహన రావు,భాస్కరరావు, నూరాని, వెంకటలక్ష్మి, సుబ్బయమ్మ, సరళ, కుమారి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు పట్టణం లోని తాహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీ నిరవదిక సమ్మె సిఐటియు మండల అధ్యక్షులు నిమ్మకురి రమేష్ బాబు ఆధ్వర్యంలో 33వ రోజుకు చేరుకుంది. ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించి అంగన్వాడీలను భయభ్రాంతులకు గురి చేయటం ఎంతవరకు న్యాయమని అలా చేస్తే ప్రభుత్వం కూలిపోతుందని హెచ్చరించారు. తదనంతరం రాష్ట్ర ప్రభుత్వం పంపిస్తున్న నోటీసులను దహనం చేశారు. కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకురాలు ఎంవి సుకన్య, విజయలక్ష్మి,పద్మజ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్థానిక వివిఎస్ఆర్ అండ్ ఎన్విఆర్ కళాశాల ఎదురు తెనాలి విజయవాడ రహదారిపై నిర్వహిస్తున్న అంగన్వాడి సమ్మెకు సిఐటియు సిపిఎం పార్టీల నాయకులు కొల్లిపర బాబుప్రసాద్, షేక్ హుస్సేన్ వలి తమ పూర్తి మద్దతును తెలిపారు. సమ్మె ప్రారంభించి 33 రోజులు గడుస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని సీఐటీయూ నాయకులు హుస్సేన్ వలి అన్నారు. అంగన్వాడీలు ఇళ్లకు వెళ్లి సూపర్వైజర్లు షోకాజ్ నోటీసులను గేట్లకు తగిలించడం అన్యాయమని సిఐటియు జిల్లా నాయకులు కొల్లిపర బాబు ప్రసాద్ అన్నారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను అమలుచేయాలన్నారు. ప్రభుత్వం వారిపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం దుర్మార్గమన్నారు. ఎస్మా చట్టాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు ఎవిఎన్ కుమారి, పి పావని ఎలిజబెత్, రంగాపుష్ప, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి దుగ్గిరాల : అంగన్వాడీలు సమ్మె ప్రారంభించి 33 రోజులు అయినప్పటికీ ప్రభుత్వంతో జరిపిన చర్చలు విఫలం కావడంతో శనివారం చెవుల్లో పూలు పెట్టుకొని వినూత్న ప్రదర్శనను నిర్వహించారు. ప్రభుత్వం తమ చెవుల్లో పూలు పెడుతుందని విమర్శించారు, అందుకు ప్రతిగా బొత్స సత్యనారాయణ ముఖ్యమంత్రి జగన్ చెవుల్లో పూలు పెడతామని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీలు అంచనా అన్నపూర్ణ సునీత మీనా నాగమణి జయ సిఐటియుకు చెందిన జెట్టి బాలరాజు సిహెచ్ పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మంగళగిరి

అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మె శనివారం నాటికి 33 రోజుకు చేరింది. మంగళగిరి అంబేద్కర్ సెంటర్లో సమ్మె శిబిరంలో అంగన్వాడీలు కుర్చీలు నెత్తి మీద పెట్టుకొని ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ ఎస్ చంగయ్య, ఎం రవి, వై కమలాకర్, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, అంగన్వాడి యూనియన్ నాయకులు హేమలత, రుక్మిణి, ఎం మేరీ రోజమ్మ, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు సమ్మె శిబిరంలో ముగ్గు వేసి నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

దుగ్గిరాలలో చెవిలో పువ్వుతో నిరసన

మంగళగిరిలో నిరసన

పొన్నూరులో నిరసన

తాడికొండలో సోది చెప్పించుకుంటూ నిరసన

తెనాలి సమ్మె శిబిరంలో మాట్లాడుతున్న హుస్సేన్ వలి

తాడేపల్లిలో మద్దతు తెలుపుతున్న వి వెంకటేశ్వర్లు

వేతనం పెంచే వరకు సమ్మె చేస్తాం : మేరీ రోజమ్మ

సమస్యల పరిష్కారం అయ్యేవరకు, ప్రభుత్వం వేతనం పెంచే వరకు అంగన్వాడీలు సమ్మె కొనసాగిస్తారని అంగన్వాడి కార్యకర్త ఎం మేరీ రోజమ్మ అన్నారు. ప్రభుత్వం చర్చల సందర్భంగా వేతనాలు పెంచం అని చెబుతుంటే భయపడి అంగన్వాడీలు ఉంటారని ప్రభుత్వం భావిస్తుందని అన్నారు. ప్రభుత్వ లో ఉన్న కుర్చీలను అంగన్వాడీలు ఖాళీ చేయించే ఘనత గతంలో ఉందని అన్నారు. తాడోపేడో తెలుసుకుంటామని హెచ్చరించారు.

వెట్టిచాకిరి చేస్తున్నాం : హేమలత

అంగన్వాడీల చేత ప్రభుత్వం అనేక రకాల పనులను చేయిస్తూ కనీస వేతనం అడుగుతుంటే పట్టించుకోని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉందని హేమలత విమర్శించారు. గత ప్రభుత్వాలు పట్టిన గతే ఈ ప్రభుత్వాన్ని కూడా పడుతుందని హెచ్చరించారు.

నిత్యావసర సరుకులు ధరలు పెరుగుతున్నాయి : స్వప్న

పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచమని అడుగుతున్నామని అంగన్వాడి కార్యకర్త స్వప్న అన్నారు. గత ముప్పై మూడు రోజుల నుంచి గత 33 రోజుల నుండి సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమైన అన్నారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయమంటే అమలు చేయడం లేదని అన్నారు. నేనున్నాను.. విన్నాను సమస్యలు పరిష్కరిస్తానని హామీనిచ్చి నేడు అమలు చేయడం లేదని విమర్శించారు. **(ప్రజాశక్తి - మంగళగిరి)**

అంగన్వాడీల ఉద్యమం ఉధృతం

పండుగ రోజుల్లోనూ ఆందోళనకు పిలుపు

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ

ప్రజాశక్తి-గుంటూరు

అంగన్‌వాడీల సమస్యల పట్ల ప్రభుత్వ మొండి వైఖరితో ఉందని, కావున ఉద్యమాన్ని మరింత తీవ్రం చేయనున్నట్లు ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియం (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షులు వై.నేతాజి తెలిపారు. శనివారం యూనియన్ జిల్లా విస్తృత సమావేశం పాత గుంటూరులోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు ఏవియన్ కుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో నేతాజీ మాట్లాడాతూ సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు పోరాటం చేస్తుంటే సమస్యలు పరిష్కారం చేయడం చేతగాని ప్రభుత్వం బెదిరింపులతో ఉద్యమాన్ని నీరుగార్చాలని ప్రయత్నిస్తుందన్నారు. అంగన్‌వాడీలు చేస్తున్న న్యాయమైన సమ్మె పరిష్కారానికి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐదేళ్లకు ఒకసారి వేతనాలు పెంచుతామని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకష్ణారెడి చెప్పారని, వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, ఇతర రంగాల్లో ఉద్యోగులకు పెంచిన రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలక ఎందుకు పెంచట్లేదని ప్రశ్నించారు. విఆర్ఎలకు ఐదేళ్లు అయినా ఎందుకు పెంచలేదన్నారు. దీన్ని బట్టి ప్రభుత్వ మాటల్లో వాస్తవం లేదని స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. అంగన్వాడీల పట్ల ప్రభుత్వం ద్వేషపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. నోటీసుల సాకుతో సిడిపిఓలు, సూపర్వైజర్లు విధుల్లోకి చేరాలని బెదిరించే ప్రయత్నం చేస్తే ప్రత్యక్ష కార్యాచరణకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దీప్తి మనోజ మాట్లాడుతూ సమస్యను జనంలోనికి తీసుకెళ్లేందుకు, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టేందుకు కోటి సంతకాల సేకరణ చేయాలని అంగన్వాడీలకు పిలుపునిచ్చారు. పండుగ రోజుల్లో నిరసన కార్యక్రమాలు ప్రకటించారు. భోగి రోజు జీవో నెంబర్ 2., మెమో కాపీలను భోగిమంటల్లో వేసి నిరసన తెలపాలని, పండుగ రోజు ఆటపాటతో ప్రభుత్వ విధానాలు జనంలోకి తీసుకెళ్లాలని, కనుమ రోజు సహపంక్తి భోజనం ఏర్పాటు చేసి మతసామరస్యాన్ని కాపాడాలని కోరారు. ఈ సందర్భంగా సమావేశంలో 'బెదిరింపులకు లొంగేది లేదని, సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె కొనసాగించాలని తీర్మానం ఆమోదించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ, అంగన్వాడీ యూనియన్ నాయకులు సుకన్య, రాధా, వెంకాయమ్మ, కనకవల్లి తదితరులు ప్రసంగించారు.

మాట్లాడుతున్న నేతాజీ , వేదికపైన నాయకుల దీప్తి మనోజ, రాధ తదితరులు

వరికపూడిశెలపై నేడు రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజాశక్తి- వినుకొండ

వరికపూడిశల ప్రాజెక్ట్ సాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం 2:00 గంటలకు వినుకొండ సిపిఎం పార్టీ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం జరగనుంది. సమావేశానికి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలు, కార్మిక సంఘాలు అందరూ పాల్గొనాల్సిందిగా జల సాధన సమితి అధ్యక్ష కార్యదర్శులు భూక్య రామాంజి నాయక్, మేడం బక్కి రెడ్డి, తంగిరాళ్ల అనంత రామిరెడ్డి, పల్నాడు శ్రీను, వీరయ్య లు కోరారు.

గ్రామాల్లో సంక్రాంతి శోభ

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలో సంక్రాంతి శోభ సంతరించుకుంది. మండలంలోని ప్రతి గ్రామంలో రంగవల్లుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా మండలంలోని మాదల గ్రామంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ రంగవల్లుల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి,సంప్రదాయాల కలబోత సంక్రాంతి పండుగ అనీ కుల,మత భేదాలు లేకుండా ప్రతి ఒకరు సంక్రాంతి పండుగను జరుపుకుంటారనీ అన్నారు. మండల కేంద్రమైన ముప్పాళ్లలో ప్రతి ఏటా గ్రామ పెద్దలు అన్నదాసు అచ్చయ్య,అన్నదాసు వెంకటస్వామి,అన్నదాసు వెంకటేశ్వర్లు,పోలిశెట్టి శివప్రసాద్ ఇంటి వద్ద జరిగే సంక్రాంతి సంబరాలు చాలా అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.సంబరాలలో భాగంగా నిర్వహించే రంగవల్లుల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పోలిశెట్టి రామారావు,అన్నదాసు సురేష్,జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి మాబుసుభాని,సయ్యద్ అన్వర్, మాబు,టైలర్ సైదా, లీలాఫర్ఖాన్ పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న టిడిపి నేతలు

రంగబాబు వ్యాఖ్యలపై టిడిపి నేతల ఖండన

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

రాయపాటి రంగబాబు టిడిపి అధినేత చంద్రబాబు పై చేసిన వ్యాఖ్యలను టిడిపి రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి భీమినేని వందనా దేవి రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు లు తీవ్రంగా ఖండించారు. సత్తెనపల్లి టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులు శనివారం విలేకరులతో మాట్లాడుతూ రాయపాటి రంగబాబు టిడిపికి రాజీనామా చేసిన అనంతరం టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లపై ఆయన మాట్లాడిన మాటలు,ఉపయోగించిన భాషను ఆయన ప్రవర్తించిన తీరును తీవ్రంగా ఖండించారు. రాయపాటి కుటుంబానికి చంద్రబాబు నాయుడు చాలా ప్రోత్సాహము అందించిన మాట వాస్తవం కాదాఅని ప్రశ్నించారు. సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి దివ్వెల శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి సర్వేపల్లి సీతయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి నూర్ భాష జాన్ బాబు, షేక్ జానీ ఖాజావలి, శిఖా ఏడుకొండలు పాల్గొన్నారు.

నాగార్జునకొండలో పర్యాటకుల సందడి

ప్రజాశక్తి-విజయపురిసౌత్

ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జున కొండ ను శనివారం భారీగా పర్యాటకులు సందర్శించారు.స్థానిక లాంచీ స్టేషన్ నుంచి నాగార్జున కొండకు వివిధ లాంచీలలో వెళ్లిన పర్యాటకులు కొండలోని మ్యూజియంలో ఉన్న బుద్ధుడి ప్రతిమలు, రాతి పనిముట్లు, మట్టి కుండలు, 9 అడుగుల బుద్ధుని పాలరాతి విగ్రహం, మహాస్తూపం,అశ్వమేధ శాల, స్నానాల గట్టు, బోధి వృక్షంను చూశారు. అనంతరం పచ్చని కొండల మధ్య ఉన్న అనుపు, యాంపి స్టేడియం, అశ్వమేద యగ్నశాల, శ్రీ రంగ నాథస్వామి దేవాలయం, తదనంతరం 60 అడుగుల ఎత్తునుండి జాలువారే ఎత్తిపోతల జలపాతాన్ని తిలకించారు.శనివారం భారీగా పర్యాటకులు నాగార్జున కొండను సందర్శించడంతో లాంచీల ద్వారా రూ. 70,000 ఆదాయం సమకూరినట్లు లాంచీ యూనిట్ అధికారులు తెలిపారు.

సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతాం

ప్రజాశక్తి-నాదెండ్ల

రాష్ట్రంలో కార్మిక, రైతాంగ సమస్యలపై ప్రశ్నించేందుకు, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు రాష్ట్ర కార్మిక, రైతాంగ పరిరక్షణ సమితిని ఏర్పాటు చేశామని రాష్ట్ర అధ్యక్షులు సింగు లెనిన్ బాబు, ప్రధాన కార్యదర్శి బి. శ్రీను నాయక్ అన్నారు. శనివారం గణపవరంలోని అంబేద్కర్ కాలనీలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు, రైతులకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నాయని, వారికి రావలసిన రాయితీలు సక్రమంగా అందడం లేదని, వారికోసం సహాయం చేసేందుకు నూతన కమిటీ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ముందుగా చిలకలూరిపేట నియోజకవర్గం, ఆ తదుపరి జిల్లా, రాష్ట్రంలో కమిటీలను నియమిస్తామని చెప్పారు. అనంతరం జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజవర్గ అధ్యక్షులు మాదాసు పృథ్వీ సాయి, విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు తుర్ల పాటి వెంకట నగేష్, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు సలికి నీడి నాగరాజు, ఏపీ గిరిజన సంఘ ఐక్యవేదిక నాయకులు మాట్లాడారు. నూతన కమిటీ సభ్యురాలు పి. సావిత్రి భర్త అనారోగ్య రీత్యా మందుల కొనుగోలు నిమిత్తం ప్రతి నెల రూ.3,000 వేలు ఈ నూతన కమిటీ అందజేస్తుందని అధ్యక్ష, కార్య దర్శులు చెప్పారు. ఆమెకు రాష్ట్ర కార్మిక రైతాంగ పరిరక్షణ కమిటీ నుంచి ఈ నెల రూ.3000 అందజేశారు. ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక నాయకులు రూ.1000 అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక రైతాంగ పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి చిన్న, సహాయ కార్యదర్శి గోను చిరంజీవి, కోశాధికారి తుర్లపాటి వెంకట్, నెంబర్లు కె పెద్ద అంజయ్య, సింగు స్టాలిన్,ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి కుంభ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కమిటీ సభ్యులు పి.సావిత్రి కి ఆర్థిక సాయం అందజేస్తున్న చిత్రం

'చంద్రబాబును ప్రజలు నమ్మే పరిస్థితి లేదు'

గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సిద్ధార్థరెడ్డితో జడ్పిటిసి పి.చిట్టిబాబు, ఎంపిపి ఎం. శ్రీనివాసరావు, సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు వి. నాగిరెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ప్రజలు నమ్మే స్థితిలో లేరని, టిడిపి, జనసేన పొత్తులు పెట్టుకున్నా రానున్న ఎన్నికలలో వైసిపి గెలుపును ఎవరూ ఆపలేరని వైసిపి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో శనివారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన యూత్ మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమానికి బైరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నరసరావుపేట విచ్చేసిన బైరెడ్డికి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు, యువత ఘన స్వాగతం పలికారు. గుంటూరు రోడ్డులోని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి నివాసం నుండి ప్రకాష్ నగర్ లోని భువన చంద్ర టౌన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ హాల్ లో జరిగిన సమావేశంలో సిద్ధార్థరెడ్డి మాట్లాడుతూ రాజకీయంగా లభించే పదవుల కన్నా ప్రజలకు సేవ చేయటం లోనే ఎంతో సంతప్తి ఆనందం ఉంటుందన్నారు.గత ఎన్నికల మాదిరి 7 నియోజకవర్గాలలో వైసిపి జెండా ఎగురవేయాలన్నారు.మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారని ఒకవైపు బిజెపితో పొత్తు పెట్టుకోవాలని చూస్తూనే మరోవైపు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా కాంగ్రెస్ నేతలతో స్నేహ సంబంధాలు కొనసాగిస్తున్నారని ఎద్దేవా చేశారు.

చంద్రబాబు నాయుడు 14 ఏళ్ల పదవీ కాలంలో రాష్ట్రానికి ప్రజలకు ఏం చేశారో చెప్పడం కాకుండా రాయలసీమ వెళ్లి రెడ్డి సోదరులకు వైసిపి ప్రభుత్వం ఏం చేయలేదని ఉత్తరాంధ్ర వెళ్లి ఉత్తరాంధ్ర ప్రజలకు వైసిపి ఏం చేయలేదని అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో అధికారం చేపట్టినట్టు టిడిపి నేతలు కలలు కంటున్నారని అన్నారు. నరసరావుపేటలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఎవరు పోటీ చేసినా వైసిపి గెలుపును ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. వైసిపి శ్రేణులు గెలుపుపై కాకుండా ప్రతి నియోజకవర్గంలో 30,40 వేల ఆధిక్యత కోసం పని చేయాలన్నారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కుల మతాల రాజకీయ పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. అనంతరం మహాత్మా గాంధీ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డిని రెండవసారి ముఖ్యమంత్రిని చేసే వరకు నిరంతరం పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎం. శ్రీనివాసరావు, జడ్పిటిసి పి చిట్టిబాబు, ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ రామలింగారెడ్డి పాల్గొన్నారు.

హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-అమరావతి

అమరావతి నుంచి తుళ్లూరు రోడ్డులో పెద్ద మద్దూరు వద్ద హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణపనులను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు శనివారం పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన ఆర్ అండ్ బి అధికారులతో, నిర్మాణదారులతో మాట్లాడారు.. బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరతగతిన, నాణ్యతతో పూర్తిచేయాలని చెప్పారు. ఈ బ్రిడ్జి నిర్మాణానికి రూ. 44 కోట్లతో ఎన్ డి బి నిధు లను ఎమ్మెల్యే మంజూరు చేయించారు.

రూ. 25 లక్షలు మైనింగ్ నిధులు విడుదల

ప్రజాశక్తి-రెంటచింతల

మండలంలోని వివిధ గ్రామాల్లో అభివద్ధి పనులు చేపట్టే నిమిత్తం ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రత్యేక చొరవతో 25 లక్షలు మైనింగ్ నిధులు విడుదలైనట్లు పిఆర్డిఈ పాశం శ్రీనివాసరెడ్డి తెలిపారు. గోలి గ్రామంలో కళ్యాణ మండప నిర్మాణానికి రూ.15 లక్షలు మంచికల్లు గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయం ప్రహరీ గోడ నిర్మాణ నిమిత్తం రూ.10 లక్షలు విడుదలయ్యాయి అన్నారు అయితే గోలిగ్రామానికి చెందిన రూ.15 లక్షలతో కళ్యాణ మండపం నిర్మాణం జరిగే అవకాశం లేనందున మరో రూ.15 లక్షలు కావాలంటూ ప్రతిపాదనలు తయారు చేసి ఎమ్మెల్యేకి పంపినట్లు తెలిపారు

ఎస్ఐగా డివి కొండారెడ్డి బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-విజయపురిసౌత్

నాగార్జున సాగర్,విజయపురిసౌత్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ ఐ గా డి.వెంకటకొండారెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు.2018 బ్యాచ్ కు చెందిన వెంకట కొండా రెడ్డి బాపట్ల లో ఎస్ ఐ గా విధులు నిర్వహించారు.ఇప్పటి వరకు విజయపురిసౌత్ ఎస్ ఐ గా పని చేసిన పి.అనిల్ కుమార్ రెడ్డి బదిలీపై డిస్ట్రిక్ట్ స్పెషల్ బ్రాంచ్ కు వెళ్లారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ ఐ వెంకట కొండా రెడ్డి మాట్లాడుతూ విజయపురిసౌత్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిరక్షణకు కషి చేస్తానన్నారు.సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి ఘర్షణలు తలెత్తకుండా ఉండేందుకు చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు..

రెంటచింతల నూతన ఎస్ఐ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-రెంటచింతల

రెంటచింతల మండల నూతన ఎస్సైగా కె వెంకట నారాయణ రెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు సాధారణ బది లీలో భాగంగా విఆర్ నుంచి ఇక్కడికి వచ్చారు ఇప్పటిదాకా ఇక్కడ పనిచేసిన శ్యామూల్ రాజీవ్ కుమార్ స్పెషల్ బ్రాంచ్ కి బదిలీ చేశారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

ఎమ్మార్పీఎస్ యువసేన అధ్యక్షుడిగా కందుల జార్జ్

ప్రజాశక్తి-ముప్పాళ్ల

ఎపి ఎమ్మార్పియస్ పల్నాడు జిల్లా యువసేన విభాగం అధ్యక్షుడిగా ముప్పాళ్ల గ్రామానికి చెందిన కందుల జార్జ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయవాడలో జరిగిన ఎపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యాప్త సమావేశంలో ఎపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు ఈ మేరకు కందుల జార్జ్ ను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.జిల్లా ఎపి ఎమ్మార్పీఎస్ యువసేన విభాగం అధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఒక అదష్టంగా భావిస్తున్నాననీ నా మీద నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షుడు సువర్ణ రాజు కు కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
ఆదివారం 14 జనవరి 2024

ఘనంగా సంక్రాంతి సంబరాలు ప్రారంభం

దుగ్గిరాలలో తలపడుతున్న కబడ్డీ జట్లు

దుగ్గిరాలలో పోటీలను ప్రారంభిస్తున్న సాదియా తదితరులు

ప్రజాశక్తి-దుగ్గిరాల

మండల కేంద్రం దుగ్గిరాలలోని డిగ్రీ కళాశాల ఆవరణలో శనివారం గ్రామానికి చెందిన స్వచ్ఛంద సేవా సంస్థ దోస్త్ వారి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. దేశ విదేశాలలో ఉన్న గ్రామస్తులు ఈ సంబరాలలో ప్రతి సంవత్సరం తప్పనిసరిగా పాల్గొంటారు. స్థానిక ఎస్సై మరియు ట్రైనీ డీఎస్పీ పి గీత కుమారి అంతర్జాతీయ వెయిట్ లిఫ్టర్ సల్మా అల్మాస్ ఆటల పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ చదువుతోపాటు ఆటపాటల్లో పాల్గొంటే శరీర ధారుణ్యం పెరిగే రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారు అన్నారు. వెయిట్ లిఫ్టర్ మాట్లాడుతూ ఆటల వలన ఏకాగ్రత పెరిగి చదువులో కూడా రాణిస్తారు అన్నారు. మండలానికి చెందిన వివిధ పాఠశాలల నుండి మరియు కళాశాల నుండి మూడు కబడ్డీ టీములు 15 వాలీబాల్ టీంలు, 500 మంది క్రీడాకారులు పలు పోటీలకు హాజరయ్యారు. ఆదివారం గంగిరెద్దులు ముగ్గుల పోటీలు ర్యాలీలు నిర్వహించనున్నారు. కార్యక్రమం ప్రారంభంలో గ్రామానికి చెందిన వివిధ రంగాలలో విశేష కృషి చేసిన వారిని ఘనంగా సత్కరించారు. ఇటీవల విద్యుత్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గ్రామానికి చెందిన కరెంట్ లైన్ మెన్ షేక్ సాదిక్‌ను వ్యవసాయ రంగానికి చెందిన తాడిపోయిన ఏడుకొండలు విద్యాశాఖకు చెందిన అమరనీడు ఎంపీ గోల్డ్ మెడస్ట్ టీ అనూష తదితరులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ జే సుబ్బారావు దోస్త్ సభ్యులు గద్దె శ్రీనివాస్ ఎం గాంధీ వి నరసింహారావు జె శివకృష్ణ గూడూరు వెంకటరావు ఏ శ్రీనివాసరావు జే నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పెదకాకాని రూరల్

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవాదాయ కమిషనర్ వారి ఆదేశాల మేరకు పెదకాకాని శివాలయంలో ఆదివారం నుండి 3 రోజులు పాటు ఆలయ ప్రాంగణంలో తెలుగు సాంప్రదాయ వాతావరణంలో ప్రతిబింబించేలా నిర్వహించనున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, చైర్మన్ అమ్మిశెట్టి శివశంకర్ రావు తెలిపారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి పట్టణ ఆర్యవైశ్య సఘం అధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి ముగ్గుల పోటీలు జరిగాయి. కొత్తపేట రామకృష్ణకవి కళాక్షేత్రంలో శనివారం నిర్వహించిన పోటీల్లో పట్టణ ఆర్యవైశ్య సంఘ అద్యక్షులు

తెనాలిలో ముగ్గుల పోటీల విజేతలతో ఆర్యవైశ్య సంఘ నాయకులు

అచ్యుత సాంబశివరావు ముఖ్య అతిధిగా పాల్గున్నారు. అనంతరం ఆయన మాట్లా డుతూ సంక్రాంతి సంప్రదాయంలో భాగంగా అందమైన రంగవల్లులు పోటీలు నిర్వహించడం ముదావహమన్నారు. స్త్రీలను గౌరవించుకునే సంప్రదాయంలో ముగ్గుల పోటీలు నిర్వహించామన్నారు. విజేతలు నాగరాజకుమారి, లక్ష్మి, చంద్రావతి లను అభినందించి బహుమతులు అందించారు.

ఆర్యవైశ్య సంఘ సెక్రటరీ భాస్కరుని ప్రసాద్ , కోశాధికారి ఎంఎస్ఆర్ గుప్తా, కార్యవర్గ సభ్యులు ఎం తిరుమలేశ్వరరావు, సిహెచ్ ఆదిశేషగిరిరావు, ఎం పూర్ణ, పి శ్రీనివాసరావు, జి రామకోటేశ్వరావు, ఐ శేతుమాధవ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం మంగళగిరి పట్టణంలో గల టిడ్కో గృహ సముదాయంలో

మంగళగిరి టిడ్కో గృహాల వద్ద విజేతలకు బహుమతి అందజేస్తున్న మురుగుడు తదితరులు

మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ పోటీల్లో 80 మంది మహిళలు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, రోటరీ క్లబ్ ప్రతినిధులు గాజుల శ్రీనివాసరావు, ఐ అనిల్ చక్రవర్తి, డాక్టర్ ఎం వంశీకష్ణ, టి సతీష్, పి నిరంజన్ గుప్తా, వి వి ప్రసాద్, బి వెంకటేశ్వరరావు, ఏ రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని, ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం రాధా రంగా నగర్‌లో శనివారం 200 మందికి సంక్రాంతి కానుకను తెలుగుదేశం నాయకులు తెలుగుదేశం జాతీయ కార్యదర్శి నారా లోకేష్ స్ఫూర్తితో, టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదన్ రావు సొంత నిధులతో సంక్రాంతి కానుక , నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా కాట్రగడ్డ మధుసూదన్ రావు మాట్లాడుతూ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియ జేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం వడ్డేశ్వరం గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు, టిడిపి గ్రామ ప్రధాన కార్యదర్శి మన్నెం సుబ్రహ్మణ్యం, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు వడ్డేశ్వరం అబ్రహం, మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు కామినేని సాంబశివరావు, మంగళగిరి నియోజకవర్గ అంగన్వాడీ ప్రధాన కార్యదర్శి కామినేని మౌనిక, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వడ్డేశ్వరంలో సంక్రాంతి కానుక అందజేస్తున్న టిడిపి నాయకులు

విజయసాయిరెడ్డిని సన్మానిస్తున్న వైసిపి నాయకులు

పార్టీ విజయానికి సమిష్టి కృషి చేయాలి

వైసిపి జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి బైపాస్ లోని వైసిపి నగర కార్యాలయాన్ని శనివారం వైఎస్ఆర్సిపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా దుగ్గిరాలకు చెందిన పలువురు వైసిపి ముఖ్య నాయకులు ఆయన్ని కలిశారు. సార్వత్రిక ఎన్నికలలో పార్టీ విజయానికి సమిష్టిగా కృషి చేయాలన్నారు. మండలంలో నిలిచిపోయిన వివిధ అభివృద్ధి పనులు పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని నాయకులు విజయసాయిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన అభివృద్ధి పనులు పూర్తి చేయ టానికి తమ వంతు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైసిపి నగర అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డి, దుగ్గిరాల మండల నాయకులు దానబోయిన వెంకటేశ్వరరావు, షేక్ బాషా, రజినీకాంత్, పిల్లి రాఘవులు, జమ్ముల లోకేష్, సర్పంచులు గంగాధరరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయసాయి రెడ్డిని నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు.

మాజీ చైర్మన్ సుబ్బయ్య కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి తెనాలి

మార్కెట్ యార్డ్ మాజీ చైర్పర్సన్ గడవర్తి సుబ్బయ్య కుటుంబాన్ని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ శనివారం పరామర్శించారు. సుబ్బయ్య గుండెపోటుతో రెండు రోజుల క్రితం మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సుబ్బయ్య కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుబ్బయ్య అకాల మరణం కుటుంబానికి తీరనిలోటని అదే సమయంలో అతనితో తనకున్న సాన్నిహిత్యాన్ని నెమరు వేసుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

6వ రోజు ప్రజల వద్దకు ఆలపాటి

ప్రజాశక్తి-తెనాలిరూరల్: తెనాలి నియోజకవర్గంలో మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తలపెట్టిన ప్రజా పాదయాత్ర ఆరవ రోజు కొనసాగింది. కొలకలూరు మండలం హాఫ్ పేటలో శనివారం ప్రారంభమైన ప్రజాయత్ర కాజీపేట మీదుగా జాకీర్ హుస్సేన్ గ్రామానికి చేరుకుంది. ప్రజలు సమస్యలు నేరుగా తెలుసుకోవడానికి ప్రజలు వద్దకే ఆలపాటి నినాదంతో చెపట్టిన ప్రజా పాదయాత్రలో ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుంది. జనసేన, టిడిపి ఉమ్మడిగా ప్రకటించిన మ్యానిఫెస్టోలో పొందుపరచిన అంశాలను జనసైనికులతో కలసి ఆలపాటి రాజేంద్రప్రసాద్ వివరించారు. పాదయాత్రలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి చేశానని ఊదరగొడతున్న ప్రభుత్వం పేదలకు ఏమీ ఏమీ చేయలేదన్నారు. పట్టణాల్లో, పల్లెల్లో, కనీస మౌలిక సదుపాయాలు సమకూర్చని దౌర్భాగ్య పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి జనసేన, టిడిపి పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు. సంక్రాంతి పండగ కారణంగా జనవరి 18న నందివెలుగు గ్రామంలో పాదయాత్ర పునఃప్రారంభం అవుతుందని తెలియజేసారు. కార్యక్రమంలో అనిత, కేసన కోటేశ్వరరావు, సూర్యదేవర వెంకటరావు, ఎన్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ అలివేలమ్మకు నివాళి

ప్రజాశక్తి-తాడేపల్లి

నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

పెనుమాక సిపిఎం మాజీ సర్పంచ్ పలగాని అలివేల మ్మకు పలువురు సిపిఎం, టిడిపి నాయకులు నివాళు లర్పించారు. అలివే లమ్మ సంస్మరణ సభ శనివారం పెనుమాకలో జరిగింది. సిపిఎం పెనుమాక కార్యదర్శి ఎస్కె పీరూసాహెబ్, నాయకులు జొన్నా శివశంకరరావు, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, కె.ఈశ్వరరెడ్డి, తాడేపల్లి నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు, గాదె సుబ్బారెడ్డి, వేముల దుర్గారావు, స్థానిక టిడిపి నాయకులు కొల్లి శేషు, కళ్లం రాజశేఖరరెడ్డితో పాటు పలువురు నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. 1995 నుండి 2000 సంవత్సరం వరకు సర్పంచ్‌గా ఆమె పెనుమాక ప్రజలకు సేవలందించారు.

ఆలయంలో అభిషేకం

ప్రజాశక్తి-తాడేపల్లి :సీతానగరం ఇంద్రకీలాద్రి క్షేత్రంలో శనివారం వెంకటేశ్వరస్వామికి అభిషేకం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగ సీతానగరం గోష్టి నిర్వాహకులు గోధ అమ్మవారికి సారె సమర్పించారు. ఈ కార్యక్రమంలో జీయర్ ఎడ్యుకేషన్ ట్రస్టు ఆశ్రమ నిర్వాహకులు పురాణం వెంకటా చార్యులు, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు : ఉద్యోగులకు గత ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చాంద్ బాషా కోరారు. శనివారం నగరంపాలెంలోని సంఘ కార్యాలయంలో జరిగిన జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేసిందా అని ప్రశ్నిస్తే, ఉద్యోగుల నుండి కాదనే సమాధానం వస్తుందన్నారు. మళ్లీ ఎన్నికల నగారా మోగుతున్న వేళ ఇప్పటికైనా ఉద్యోగులకు ఇచ్చిన హామీలను, పిఆర్‌సి బకాయిలను, సరెండర్ లీవులను, మెడికల్ రియంబర్స్‌మెంట్ బిల్లులను ఉద్యోగులకు చెల్లించాలని కోరారు. అలాగే 12వ వేతన సవరణ కమిషన్ వేసి నెలలు గడుస్తున్నా వారు పని మొదలు పెట్టలేదని, మధ్యంతర భతి ప్రకటన కూడా ప్రభుత్వం చేయలేదన్నారు. ఉద్యోగులు , పెన్షనర్ల కుటుంబాలను ప్రభుత్వం ప్రాధాన్యతా వర్గంగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులకు రావాల్సిన న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి అన్ని ఉద్యోగ సంఘాలతో సమావేశం నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చాంద్‌బాష, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కరిముల్లాషాఖాదరి, నగరశాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చాంద్‌బాషా

27న వడ్లమూడిలో 'రా కదలి రా' ప్రారంభం

ప్రజాశక్తి - చేబ్రోలు :మండలంలోని వడ్లమూడిలో 27న రాష్ట్ర వ్యాపితంగా టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించే 'రా కదలిరా' కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని మండల టిడిపి నాయకులు మైలా రామరాజు, తెలిపారు. గ్రామంలో శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవస్థానం వద్ద గల దాణా ఫ్యాక్టరీ వెనుక అడుసుమల్లి వెంకటేశ్వరరావు ప్రాంగణంలో బహిరంగ సభ నిర్వహిస్తారని తెలిపారు. శనివారం బహిరంగ సభ ఏర్పాట్లకోసం భూమి పూజ నిర్వహించారు. కారక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి అనంత లక్ష్మి నారాయణ, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వీరంకి రంగారావు, జిల్లా ఎస్సీ సెల్ కార్య నిర్వాణ కార్యదర్శి కూచిపూడి జాన్ సుందర్ సింగ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వేజెండ్ల సుధాకర్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ సలాం, నియోజకవర్గ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ రియాజ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

సంగీతం, సాహిత్యం జీవితంలో ప్రధానమైనవి

ప్రజాశక్తి-గుంటూరు :సంగీతం, సాహిత్యం మానవ జీవితంలో ప్రధానమైనవని సామాజిక అభివద్ధికి కూడా అవి ఎంతో దోహదపడతాయని అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ అన్నారు. అవగాహన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి వేడుకలను లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ సంక్రాంతి వేడుకల్లో పాటలు, పద్యాలు కవితలాపనలు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గతంలో మహనీయులు కొనసాగించిన విలువలు నేడు కనుమరుగుతున్నాయని, ఈతరం కోసం ఆచరిత్రను సాహిత్యాన్ని, సాంప్రదాయాల్ని గుర్తు చేసే సభలు, సమావేశాలు, ఉత్సవాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.అందుకు సాంస్కృతిక పునర్వికాసం చాలా అవసరమని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల కోఆర్డినేటర్ బిళ్లా అశోక్ సమన్వయ పరచగా, కార్యక్రమంలో గొబ్బిళ్ళ పాటలతో ఎం.మాధవి, వర్ధనీలు అలరించగా, నేహా, జస్మిత నత్యంతో అలరించారు. రాజశేఖర్, ఘనశ్యామాచార్యులు, ఎస్.నారాయణయ్య, మల్లికార్జునరెడ్డి, సాయిబాబు గేయాలు అలరించారు. కార్యక్రమంలో వి.వి.రావు, పింగళి భాగ్యలక్ష్మి, శేష ఫణిశర్మ ప్రసంగించారు.

మాట్లాడుతున్న పెనుగొండ లక్ష్మీనారాయణ

విద్యార్థులను అభినందిస్తున్న రామకృష్ణప్రభు, తదితరులు

పోటీలలో చలమయ్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు : వివేకానంద జయంతి సందర్భంగా హిందూ కాలేజిలో నిర్వహించిన అంతర కళాశాల పోటీలలో గుంటూరు చలమయ్య డిగ్రీ కాలేజి విద్యార్థులు విశేష ప్రతిభ చూపారని కళాశాల సెక్రెటరీ కర్పూరపు రామకృష్ణ ప్రభు తెలిపారు. శనివారం కళాశాలలో ఆయా విద్యార్థులను అభినందించారు. వక్తృత్వ పోటీల్లో జిఎల్వి అంజన ప్రథమ బహుమతి, వి.పూజిత ప్రోత్సాహక బహుమతి, వ్యాసరచనలో వి.పూజిత తృతీయ, వ్యాసరచన తెలుగు మీడియంలో ఎన్.భావన తృతీయ బహుమతి పొందినట్లు ప్రిన్సిపాల్ మహంకాళి శ్రీనివాసరావు తెలిపారు. విద్యార్థులను అభినందించిన వారిలో కళాశాల అధ్యక్షులు పచ్చిపులుసు రాఘవరావు, ఎన్ఎస్ఎస్ అధికారి ఎ.శ్రీధర్, కల్చరల్ కోఆర్డినేటర్ టి.మధుసూదన్, ప్లేస్మెంట్ ఆఫీసర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

డివైఎఫ్ఐ కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు

డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డివైఎఫ్ఐ) నూతన సంవత్సర క్యాలెండర్ను శనివారం స్థానిక బ్రాడీపేటలోని సంఘ కార్యాలయంలో డివైఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివైఎఫ్ఐ ఏర్పడిన నాటి నుండి అందరికీ ఉపాధి కల్పించాలని, ఉద్యోగాల సాధనకు నిరంతరం పని చేస్తుందని అన్నారు. ఉద్యోగ కల్పనకు పోరాటాలతోపాటు, ఆటల పోటీలు, పోటీ పరీక్షలు నిర్వహిస్తుందన్నారు. యువతలో దేశభక్తి, సామాజిక స్పృహ కల్పించటానికి కృషి చేస్తుందన్నారు. డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ వై.కృష్ణకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత నాలుగేళ్లుగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయలేదన్నారు. ఖాళీగా ఉన్న 2.5 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, వాటిని తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు ఎస్.కె.బాష, ఎస్.కార్తీక్, ఎమ్.కిరణ్కబీర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సమీర్ పాల్గొన్నారు.

గుంటూరులో కేలండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

గుజ్జర్లపూడిలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనప మండలం గుజ్జర్లపూడి గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగిన ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ వైసిపి పాలనలో ప్రజలు విసిగిపోయారని అన్నారు. రాష్ట్రంలో ఉపాధి లేక నిరుద్యోగులు , కూలీలు ఇతర రాష్ట్రాలకు వలసపోతున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోతో జగన్మోహన్ రెడ్డికి నిద్ర పట్టటం లేదని విమర్శించారు. టిడిపి అధికారంలోకి వచ్చేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అమరేశ్వర రావు, రాష్ట్ర పార్టీ నిర్వహణ కార్యదర్శి మరియు ఎల్లినేడి రామస్వామి టిడిపి నాయక ఆళ్ల సాంబయ్య, మాగులూరి భాను ప్రకాష్ టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి మాగులూరి హరిబాబు, కోమటినేని శ్రీనివాసరావు మక్కపాటి రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహావిష్కరణలో కన్నా లక్ష్మీనారాయణ

నేడు, రేపు ఎన్టిఆర్ స్టేడియంలో సంక్రాంతి సంబరాలు

బ్రోచర్ ఆవిష్కరించిన మంత్రి రజిని తదితరులు

ప్రజాశక్తి - గుంటూరు

సంక్రాంతి పండుగ క్రాంతిని గుంటూరు నగరానికి నగర పాలక సంస్థ సంక్రాంతి సంబరాల ద్వారా తెచ్చిందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని అన్నారు. శనివారం యన్.టి.ఆర్ స్టేడియంలో గుంటూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఆది, సోమ రెండు రోజులు జరగనున్న సంక్రాంతి సంబరాల బ్రోచర్ను మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు, ఎంఎల్యేలు మద్దాలి గిరిధర్, మహ్మద్ ముస్తఫా, అధికారులు, ప్రతినిధులతో కలిసి మంత్రి ఆవిష్కరించారు. నగర మేయర్ అధ్యక్షతన జరిగిన బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, సంక్రాంతి అంటేనే తెలుగు ప్రజలకు అత్యంత ముఖ్యమైన పండుగ అని, సంక్రాంతికి గ్రామీణ ప్రాంతాలలో జరిగే పండుగ శోభను నగర పాలక సంస్థ గుంటూరు నగర ప్రజలకు చేరువ చేసిందన్నారు. కుల మతాలకు అతీతంగా ప్రతి రైతు తన పంట చేతికి వచ్చిన సందర్భంగా ఆనందంగా జరుపుకొనే పండుగ సంక్రాంతి అని అటువంటి పండుగ గుంటూరు నగరంలో జరుగుతుందని, నగర ప్రజలు సంక్రాంతి సంబరాల్లో కుటుంబ సమేతంగా పాల్గొని ఆస్వాదిస్తారని కోరుకుంటున్నామన్నారు. మేయర్ మాట్లాడుతూ, గత ఏడాది సంక్రాంతి సంబరాలను అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరుపుకున్నామని, ఈ ఏడాది కూడా అన్ని వయస్సుల వారిని అలరించేలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టనున్నామని తెలిపారు. ఎంఎల్ఏ మద్దాలి గిరిధర్ మాట్లాడుతూ ప్రజలకు అవసరాలకు అనుగుణంగా జిఎంసి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటుందని దీని ఫలితంగానె గత ఏడాదిలో స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ లో ర్యాంక్, ప్రస్తుతం స్వచ్ఛ సర్వేక్షణ్ లో జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంక్ సాధించిందని తెలిపారు. ఎంఎల్ఏ ముస్తఫా మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే సందడి వాతావరణంతో కూడి కుటుంబ సభ్యులు, మిత్రులు కలిసే పండుగ అని, అటువంటి పండగను జిఎంసి చేపట్టడం అభినందనీయమని తెలిపారు. పండగలను పట్టణ వాతావరణంలో ప్రజలు మరిచిపోతున్నారని ఇటువంటి తరుణంలో జిఎంసి సంక్రాంతి సంబరాలు చేపట్టడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.

సంబరాల షెడ్యూల్

ఆదివారం భోగి సందర్భంగా ఉదయం 7గంటల నుండి సాంప్రదాయక సన్నాయి వాయిద్యాల స్వాగతం, భోగి మంటలు గంగిరెద్దుల విన్యాసాలు, చిన్నపిల్లలకు బోగి పళ్ళు పోయుట సాయంత్రం 6 గంటల నుండి జబర్దాస్ట్ ఇమ్మానుయెల్ చే ఆనందో బ్రహ్మ కామెడీ, వెంకి మంకీ టాకింగ్ డాల్, జబర్దస్ట్ ఆనంద్ చే మిమిక్రి, డాన్స్ క్రి, హాస్యవల్లరి, జబర్దాస్ట్ శాంతి స్వరూప్ ఆట పాట కామెడీ టానిక్, జబర్దస్ట్ కిరణ్, వెరైటీ డ్రెస్సింగ్ డాన్స్, హేలోమేన్ షో మరియు టు హెడ్స్ డాన్స్, ప్రముఖ మేజీషియన్ శ్యాం డోవ్ యాక్ట్ మ్యాజికల్ షో జరుగుతాయని, సోమవారం సాయంత్రం 6 గంటల నుండి సినీ గాయని దామిని, మెలోడీ స్టార్ శ్రీకష్ణ, ఆర్ ఆర్ ఆర్ ఫేం హారికా నారాయణ్, ఉమా నేహా, రవి జాకీ, డి టి యస్ ఆనంద్ లచే స్టార్ మ్యూజికల్ మస్తి డాన్స్ హంగామా జరుగుతాయని నగర ప్రజలు సంబరాలలో పాల్గొనాలని కోరారు. సదరు కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వనమా బాలవజ్రబాబు, గుంటూరు తూర్పు నియోజకవర్గ వైఎస్సార్సిపి సమన్వయకర్త షేక్ నూరి ఫాతిమా, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఎస్.ఈ. సుందర రామి రెడ్డి, డి.ఈ.ఈ. మహ్మద్ రఫిక్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సీట్ల ఖరారుపై టిడిపిలో అయోమయం

వీక్షణం

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గుంటూరు, పల్నాడు జిల్లాల్లో టిడిపి తరుపున పోటీ చేసే అభ్యర్థుల ఎంపికపై పార్టీ అధిష్టానం అన్వేషణ ప్రారంభించింది. నియోజకవర్గాల వారీగా ప్రస్తుతం ఉన్న ఇన్ఛార్జిలకే టిక్కెట్లు ఇవ్వాలా లేక కొత్త వారికి అవకాశం ఇవ్వాలన్న అనే అంశంపై వివిధ సర్వే సంస్థల ద్వారా సర్వే చేయిస్తున్నారు. ప్రతి నియోజకవర్గంను టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఈ సారి ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. రాజధాని జిల్లాలో తమ సత్తా చాటాలని చంద్రబాబు పట్టుదలగా ఉన్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన వారిలో ఆరేడు మందికి ఈసారి అవకాశం ఇవ్వకపోవచ్చునంటున్నారు. జనసేనతో పొత్తు నేపథ్యంలో సీట్ల సర్దుబాటుపై ఇంకా స్పష్టత రాలేదు. గుంటూరు, పల్నాడు జిల్లాలో నాలుగు స్థానాలపై జనసేన దృష్టి సారించింది. సీనియర్ నాయకుడు నాదెండ్ల మనోహర్ను తెనాలి అభ్యర్థిగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రకటించగా గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజక వర్గాలతోపాటు నరసరావు పేట అసెంబ్లీ స్థానంపై జనసేన దృష్టిసారించింది. జనసేన అభ్యర్థులుగా నేరేళ్ల సురేష్ (గుంటూరు తూర్పు), బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ (గుంటూరు పశ్చిమ), సయ్యద్ జిలానీ (నరసరావుపేట) పోటీకి సిద్ధం అవుతున్నారు. తాజా సమాచారం ప్రకారం తెనాలి, నర్సరావు పేట జనసేనకు ఇచ్చేందుకు ప్రాథమికంగా అంగీకారం కుదిరినట్టు తెలిసింది. గుంటూరు నగరంలో రెండు స్థానాలపై అయోమయం నెలకొంది. జనసేన పొత్తుతో టిడిపికి చెందిన ఇన్ఛార్జిల పరిస్థితి గందరగోళంలో పడింది. తెనాలి సీటు ఆశిస్తున్న టిడిపి సీనియర్ నాయకుడు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్కు గుంటూరు పశ్చిమ లేదా గుంటూరు లోక్సభ స్థానం కేటాయించే అవకాశం ఉంది. అయితే వైసిపి నుంచి తప్పుకున్న క్రికెటర్ అంబటి రాయుడు గుంటూరు లోక్సభ స్థానం నుంచి జనసేన నుంచి పోటీకి సిద్ధమవుతున్నట్టు తెలిసింది. ఈమేరకు ఇటీవల మంగళగిరిలో పవన్ కల్యాణ్తో అంబటి రాయుడు చర్చించినట్టు సమాచారం. టిడిపి నుంచి గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ ఈసారిపోటీ చేయకపోవడం వల్ల తొలుత ఈ స్థానానికి ఈ స్థానం నుంచి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్కు పేరు విన్పించినా తిరిగి అంబటి రాయుడు రంగ ప్రవేశంతో సమీకరణలు మారుతు న్నాయి. అలాగే గుంటూరు,పల్నాడు జిల్లాల పరిధిలో కనీసం ఇద్దరు బిసి అభ్యర్థులను ఎంపిక చేయాలని సర్వే సంస్థలు సూచించి నట్టు తెలిసింది. ఇప్పటికే వైసిపి బిసిలకు రెండు సీట్లు కేటాయించడంతో టిడిపి అభ్యర్థుల పరిస్థితి ఎటూ పాలుపోని పరిస్థితి ఏర్పడింది. గుంటూరు తూర్పును ముస్లింలకు కాకుండా ఇతరులకు కేటాయించి నర్సరావు పేటను పొత్తులో ముస్లిం అభ్యర్థులకు ఇవ్వాలని యోచిస్తున్నారు. అయితే ఇప్పటి వరకు గుంటూరు, నర్సరావుపేట లోక్సభ పరిధిలో బిసిలకు ఎక్కడ కేటాయిస్తారన్నదీ ఇంకా నిర్ణయం తీసుకోలేదు. గుంటూరు పశ్చిమలో వైసిపి నుంచి మంత్రి విడదల రజనీ పోటీ చేస్తుండటం వల్ల ఆమెకు ధీటైన అభ్యర్థిని ఎంపికపై టిడిపి, జనసేన నాయకులు దృష్టి సారించారు. ఆలపాటి అయితే ఆమెను ధీటైన అభ్యర్థిగా ఉంటారని పార్టీలో ప్రచారం జరుగుతోంది. జనసేన పొత్తు, బిసి అభ్యర్థులకు ప్రాధాన్యత, ముస్లింకు స్థానం కల్పించడం, గత ఎన్నికల్లో పరాజయం పాలైన వారిలో ఎంతమందికి తిరిగి ప్రజల్లో సాను కూలత ఉందనే అంశాలపై అధిష్టానం దృష్టిసారించింది. దీంతో ఎవరికి టిక్కెట్ ఖరారు అవుతుందో ఎవరిది కాదో తెలియని పరిస్థితి నెలకొంది.

(ఎ.వి.డి.శర్మ)

ఒత్తిడి తగ్గించటంలో క్రీడలు ముఖ్యపాత్ర

ప్రజాశక్తి-గుంటూరు

మానసిక ఒత్తిడిని తగ్గించించి, శారీరక ధారుడ్యాన్ని అందించడంలో ఆటలు ప్రధాన పాత్ర పోషిస్తాయని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు అన్నారు. శనివారం బిఆర్ స్టేడియంలో గుంటూరు మునిసిపల్ కార్పోరేషన్ ఎంప్లాయిస్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను స్థానిక మహమ్మద్ ముస్తఫాతో కలిసి టాస్ వేసి మేయర్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బౌలింగ్ చేయగా మేయర్ బాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రోజువారీ పనిలో ఎదురయ్యే మానసిక ఒత్తిడిని ఇష్టమైన ఆటలలో పాల్గొనటం ద్వారా అధిగమించవచ్చని అన్నారు. ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలతో పాటు క్రీడలకు కూడా అధిక ప్రాదాన్యతనిస్తుందని తెలిపారు. ఆడాలనే కోరిక, ప్రతిభ ఉన్నా ఆడుకోడానికి అవకాశం లేని వారికి ఆడుదాం ఆంధ్ర మంచి వేదికగా నిలుస్తుందన్నారు.సదరు కార్యక్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్.నూరిఫాతిమా, నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ కె.లక్ష్మిశివజ్యోతి, మేనేజర్ శివన్నారాయణ, యంహెచ్ఓ మధుసూదనరావు, జిఎంసి ఉద్యోగులు, పాల్గొన్నారు.

క్రీడాకారుల్ని పరిచయం చేసుకుంటున్న మేయర్